



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

గురువారం 11, డిసెంబర్, 2025





- ఉదయం 7 గంటల నుండి ఒంటి గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ
- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు

## నేడు మొదటి విడత గ్రామ పంచాయతీ పోలింగ్‌కు
# సర్వం సిద్ధం

ఖమ్మం సూర్య న్యూస్ : జిల్లాలో జరిగే మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. గురువారం మొదటి విడతలో ఏడు మండలాలలో సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతోంది. ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ నిర్వహించి, ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి చేసి ఫలితాలు వెల్లడించనున్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన




2లో

## సమస్యల పరిస్కారమే
# సిపిఐ ప్రధాన ఎజెండా



చుంచుపల్లి/లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిపరిస్కారంకోసం కృషిచేయడమే సిపిఐ ప్రధాన ఎజెండా అని, సిపిఐ ప్రజాప్రతినిధుల లక్ష్యమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు.

- సిపిఐని గెలిపించి అభివృద్ధికి అండగా నిలవండి
- పారదర్శక పాలన సిపిఐతోనే సాధ్యం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని
- పంచాయతీల్లో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే

2లో



## గొంతు కోసుకుని వ్యక్తి ఆత్మహత్యాయత్నం

- ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని కాపాడిన పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది
- అభినందించిన జిల్లా కలెక్టర్

2లో

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) - కొత్తగూడెం గణేష్ టెంపుల్ ఏరియాలోని నూడుల్స్ పాయింట్ లో మాస్టర్ గా పనిచేసే వెస్ట్ బెంగాల్‌కు చెందిన బిశాల్ తమంగ్ 35(సం) గొంతు కోసుకుని బుధవారం ఆత్మహత్యాయత్న ప్రయత్నం చేసాడు. పరిస్థితి విషమించడంతో అత్యవసర చికిత్స నిమిత్తం కోసం వరంగల్ ఎంజీఎంకు వెళ్లాలని సూచించిన జిల్లా ఆసుపత్రి వైద్యులు సూచించారు.

## మొదటి విడత పోలింగ్‌కు
# కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

పోలీస్ కమిషనర్ సునీల్ దత్







6లో

# నేడు మొదటి విడత గ్రామ పంచాయతీ పోలింగ్‌కు సర్వం సిద్ధం





మొదటి పేజీ తరువాయి

భద్రతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని వివరించారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించి క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశారు. సీసీ కెమెరా ద్వారా నిరంతర పర్యవేక్షిస్తామని, సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు అధికారులు తెలిపారు.

# గొంతు కోసుకుని వ్యక్తి ఆత్మహత్యాయత్న ప్రయత్నం

మొదటి పేజీ తరువాయి

బంధువుల ద్వారా విషయం జిల్లా ప్రధాన ఆసుపత్రిలో సమన్వయ అధికారి డాక్టర్ జి రవిబాబు తెలుసుకున్నారు.తక్షణమే పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడ ఉన్న వైద్య సిబ్బందిని చరవాణి ద్వారా ఆపరేషన్ కు డాక్టర్ జి .రవి బాబు ఏర్పాట్లు చేసారు. ఈ విషయం తెలుసుకున్న పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి శాస్త్ర చికిత్సల విభాగం డాక్టర్లు మరియు సిబ్బంది తక్షణమే చేరుకొని రెండు గంటల శ్రమించి వ్యక్తి ప్రాణాలు కాపాడారు ఈ యొక్క శాస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన డాక్టర్ జి .రవిబాబు (ఈ ఎన్ టి) డాక్టర్ సోమరాజు దొర (జనరల్ సర్జన్) డాక్టర్ రామ్ రాంప్రసాద్, డాక్టర్ ప్రసాద్ (మత్తు వైద్య నిపుణులు) ఆపరేషన్ థియేటర్స్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ యొక్క ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేసి ఐసియు కొరకు ప్రత్యేకంగా అంబులెన్స్ ఏర్పాటు చేసి స్వయంగా డాక్టర్ ప్రసాద్, సహాయక సిబ్బంది నరసింహ వెళ్లి భద్రాచలం ఆసుపత్రిలో ఐసియు సురక్షితంగా అడ్మిట్ చేసిన వైద్య నారాయణ అనే నానుడిని వైద్యులు నిరూపించారు.ప్రస్తుతం ప్రాణాపాయ స్థితి నుంచి బిశాల తమంగు కోలుకున్నారు.దిగ్విజయంగా ఆపరేషన్ పూర్తి చేసి వ్యక్తి ప్రాణాలు కాపాడినటువంటి డి సి హెచ్ ఎస్ డాక్టర్ జి.రవిబాబు మరియు పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లను.. సిబ్బందిని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభినందించారు.

# ప్రజాపంథా అభ్యర్థులను గెలిపించండి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) -** ఈనెల 17వ తారీకు జరగనున్న ఎన్నికల్లో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు చంద్ర అరుణ, మాచర్ల సత్యం కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గుండాల గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఈసం శ్రీను ( శంకర్ ), ముత్తాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పూనేం రమాదేవి(రోజా), లింగగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కల్తి ప్రశాంత్ బరిలో నిలిచారని ఈ ప్రాంత ప్రజలు వారిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా గుండాల సర్పంచ్ అభ్యర్థి ఈసం శ్రీను (శంకర్) మాట్లాడుతూ గతంలో పనిచేసిన పార్టీ ప్రజాప్రతినిధులు కామ్రేడ్ బాటన్న గుమ్మడి నరసయ్య గారి స్ఫూర్తితో నిజాయితీగా ప్రజా అభివృద్ధి కోసం పనిచేస్తానన్నారు. కాలక్రమంగా రాజకీయాలు వ్యాపారాలుగా మారుతున్నాయని ఎన్నికల్లో ధన ప్రవాహం డబ్బు తొ పాటు అనేక ప్రలోభాలు శాసిస్తున్నాయని ఇటువంటి సందర్భంలో ప్రజల పక్షాన పోరాడే పార్టీలకు బాధితులకు అండగా నిలబడి కొట్లాడే ప్రజాపంథ పార్టీ అభ్యర్థులను ఆదరించాలని అత్యధిక మెజారిటీతో గెలిపించి తగు మద్దతును ఇవ్వాలని వారు మండల ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంతంలో వందలాది ఎకరాలు పోడు భూములు కొట్టించిన ఘనత ప్రజాపందా పార్టీ దేనని అనేక చెరువులను కుంటలను పోయించి బీడు భూములను సశ్యశ్యామలం చేశామని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి తలలో నాలుకలాగా ఉన్నామని స్పష్టం చేశారు. ఇంకా గుండాల మండలంలో అనేక ఇరిగేషన్ సమస్యలు ఉన్నాయని మండలంలో బస్టాండ్ ఏర్పాటు, ఆసుపత్రిని ముప్పై పడకలుగా మార్చడం డయాలసిస్ సెంటర్, లైబ్రరీ వంటి ప్రధాన సమస్యలు పరిష్కారం కావాలంటే తనను ఆదరించి ప్రజలు అత్యధిక మెజార్టీతో ఓటు వేసి గెలిపించాలని కోరారు. పంచాయతీలలో సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డులలో పోటీలో ఉన్న ప్రజాపంథ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ప్రజాపంథా అభ్యర్థులకు తెలుగుదేశం పార్టీ గుండాల మండల కమిటీ సంపూర్ణ మద్దతును ప్రకటించడం యూత్ మద్దతు హర్షనీయమని వారన్నారు.ఈ కార్యక్రమంలో గుండాల మండల కార్యదర్శి కొమరం శాంతయ్య, ఊకే బాబు, తోలెం సాంబయ్య, ఇల్లందుల అప్పారావు, పూణేం లక్ష్మన్న, ఇల్లందుల నరసింహులు, ఈసం చంద్రన్న, తెల్లం రాజు, కే జగన్, అరెం రాంబాయి యూత్ నాయకులు ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

## కాంగ్రెస్, ఐఎన్టీయూసీ నాయకులు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్) -** మండలపరిధిలోని రుద్రంపూర్, గౌతంపూర్, ధన్బాద్, సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించేందుకు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ రుద్రంపూర్ ప్రెసిడెంట్ గుమ్మడి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలిపాక సత్యనారాయణ సమక్షంలో ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ లు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బుధవారం రుద్రంపూర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌లో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అలాగే ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎం.పీ రామసహాయం రఘురాం రెడ్డి ఆదేశాలతో నిర్వహించిన సమావేశంలో ఐఎన్టియుసి నాయకులకు, కార్యకర్తలతో మాట్లాడారు. రుద్రంపూర్, గౌతంపూర్, ధన్బాద్, సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలనే పట్టుదలతో అలాగే నాయకులందరూ దృఢ సంకల్పంతో జరగ బోయే సర్పంచ్ ఎలక్షన్లో రుద్రంపూర్ సర్పంచ్ అభ్యర్థి బానోత్ కేస్లీ, బ్యాట్ గుర్తు, గౌతమ్ పూర్ సర్పంచ్ అభ్యర్థి బానోతు అనూష బ్యాట్ గుర్తు, ధన్బాద్ సర్పంచ్ అభ్యర్థి శ్రీదేవి కతర గుర్తు అలాగే అన్ని వార్డులలో వార్డు మెంబర్లుగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్కరు ఓటు వేసే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బొటిక రాజేశ్వరరావు, సీనియర్ నాయకులు జీదుల రాజేశ్వరరావు, సెంట్రల్ కమిటీ మెంబర్స్ ఎం కొమరయ్య, బ్రాంచి కమిటీ కాసర్ల సమ్మయ్య, ఫిట్ కార్యదర్శిలు గోపి కుమార్ స్వామి, చిలక రాజయ్య, ఎం.డి.సత్తార్ పాష, ఈ. మోహన్ రెడ్డి, మల్లికార్జునరావు, రంగినేని వెంకటేశ్వర్లు, సదానందం, సత్యనారాయణ, వినయ్, లక్ష్మీనారాయణ కోరి, రమేష్ బాబు, జడలు చంద్రశేఖర్, కొప్పుల కుమార్, సముద్రాల శ్రీనివాస్ టిఆర్ఎస్ రాజు, సత్యనారాయణ, మొహమ్మద్ గౌస్, ముజాహిద్ జయరాజ్, బాబుదిన్, సంపత్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే సిపిఐ ప్రధాన ఎజెండా




మొదటి పేజీ తరువాయి

గ్రామపంచాయతి ఎన్నికలను పురస్కరించుకొని బుధవారం చుంచుపల్లి మండల పరిధిలోని పెనుబల్లి, పెనగడప, అంబెడ్కర్ నగర్ గ్రామపంచాయతీల్లో, లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని శేషగిరినగర్, తెలగారమవరం, హేమచంద్రాపురం, గడ్డిగుట్ట గ్రామపంచాయతీల్లో విస్తృతంగా పర్యటించి అభ్యర్థులకు, పార్టీ శ్రేణులకు దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ గ్రామాల్లో పారదర్శక పాలనా సిపిఐ ప్రజాప్రతినిధులతోనే సాధ్యమని, ప్రజలకు వెన్నంటి ఉండేది సిపిఐ ప్రజా ప్రతినిధులేనన్నారు. ప్రజల్లో మమేకమై గ్రామస్వపరిపాలన కోసం సిపిఐ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గడిచిన రెండేళ్లలో ప్రభుత్వంతో కొట్లాడి వివిధ పథకాల్లో నిధులు రాబట్టి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశామని, ప్రజాసమస్యలు పరిష్కరించగలిగామన్నారు. ప్రతి పథకాన్ని గ్రామీణ పేదలగడప చేర్చే బాధ్యతాయుత పాలనకు కమ్యూనిస్టు పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# ఎన్నికల తర్వాత రోజు సిబ్బందికి ఓడి ఇవ్వాలి

## ఎన్నికల సిబ్బందికి రవాణా సౌకర్యం కల్పించాలి

## టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) -** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల విధులలో పాల్గొంటున్న సిబ్బందికి ఎన్నికల తర్వాత రోజు ఓడి సౌకర్యం కల్పించాలని,అన్ని మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రానికి తిరుగు ప్రయాణానికి రవాణా సౌకర్యం కల్పించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ అధికారులను కోరారు.ఈనెల 10, 11వ తేదీలలో మొదటి విడత అదేవిధంగా 13, 14వ తేదీలలో రెండవ విడత మరియు 16, 17వ తేదీలో మూడో విడత ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో అనేకమంది ఉపాధ్యాయులకు, సిబ్బందికి రెండు , మూడు విడతలలో విధులు నిర్వహించవలసి ఉన్నది. ప్రతి విడతకు మధ్యలో ఒకరోజు పని దినం ఉండడంతో సిబ్బంది తప్పకుండా విధులకు హాజరవలసి ఉండడంతో సుదూర మండలాలలో విధులు నిర్వహించి ఎలక్షన్ మెటీరియల్ మొత్తం రిసెప్షన్ సెంటర్లో అప్పగించేసరికి రాత్రి చాలా ఆలస్యం అవుతుంది.అదే సందర్భంలో వివిధ మండలాల నుండి వారు పని చేసే కార్యాలయ ప్రదేశాలకు చేరుకోవడానికి రాత్రివేళలో రవాణా సౌకర్యాలు ఉండక సకాలంలో కార్యాలయ విధులకు హాజరగుటకు ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుంది.విడత విడతకు మధ్యలో ఒకరోజు కార్యాలయ విధులకు హాజరవలసి ఉండడంతో సకాలంలో విధులకు చేరుకోక ఎఫ్.ఆర్.ఎస్ లో హాజరు ఆలస్యమైన ఇబ్బంది ఎదుర్కోవాల్సి ఉంటుంది. కొంతమంది సిబ్బంది అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నందున వెంట వెంటనే మొదటి విడత, రెండవ విడత మరియు మూడవ విడత విధులకు హాజరయ్యే సందర్భంలో అనారోగ్య సమస్యలు ఎదురై ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుంది.ఎన్నికల విధులలో పాల్గొంటున్న సిబ్బందికి ఎన్నికల తదుపరి రోజు 12,15,18 వ తేదీల్లో ఓడి సౌకర్యం కల్పించవలసిన అవసరం ఉంది.జిల్లాలో అనేకమంది ఉపాధ్యాయులకు రెండు విడతలలో ఎన్నికల విధులు వచ్చి ఉన్నవి.కొంతమంది ఉపాధ్యాయులకు కనీసం ఒక విడత కూడా ఎన్నికల విధుల ఉత్తర్వులు రాలేదు.ఎన్నికల విధుల ఆర్డర్లు వచ్చిన వారికే వస్తున్నాయి తప్ప అనేకమందికి ఎన్నికల విధులు ఉత్తర్వులు రాలేదు. కావున మూడో విడత ఎన్నికల విధులు కేటాయించేటప్పుడు రెండు విడతలలో ఎన్నికల విధుల ఉత్తర్వులు రానివారికి కేటాయించవలసి అవసరం ఉన్నదని అధికారులను కోరారు.అదేవిధంగా ఎన్నికల మెటీరియల్స్ మొత్తం రిసెప్షన్ సెంటర్లో అందజేసేసరికి రాత్రి చాలా సమయం అయ్యే అవకాశం ఉన్నందున అన్ని మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రానికి రవాణా సౌకర్యం కల్పించాలని ఎన్నికల అధికారులను కోరారు.

# శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి అసిస్టెంట్ ప్రొఫెసర్ సూరంపల్లి రాంబాబు

**సూర్య ప్రతినిధి, ఖమ్మం**





శ్రీ చైతన్య విద్యార్థులకు నాసాకిట్స్ అందజేత స్థానిక మమత హాస్పిటల్ రోడ్డు నందుగల శ్రీ చైతన్య ఒలంపియాడ్ పాఠశాలలో నాసా స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్లో పాల్గొనే విద్యార్థులకు బుధవారం నాసా కిట్స్ అందజేశారు. ముఖ్యఅతిథిగా ఎస్. ఆర్. అండ్ బి. జీ. యన్. ఆర్. అసిస్టెంట్ ప్రొఫెసర్ సూరంపల్లి రాంబాబు విచ్చేసి నేటి విద్యార్థుల మారుతున్న పోటీ ప్రపంచానికి అనుగుణంగా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని తెలిపారు.ఆయన మాట్లాడుతూ కేవలం పుస్తక పఠనంకె అలవాటు కాకుండా నేటి కంప్యూటర్ యుగంలో విద్యార్థులు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. నాసా అంతరిక్ష పరిశోధన పోటీలలో పాల్గొనే విద్యార్థులు తమ ప్రదర్శన ఆకృతులను స్వతహాగా తయారు చేసే విధంగా ఉండాలన్నారు. తెలంగాణ విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ గత సంవత్సరం తమ విద్యార్థులు నా స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్లో ప్రపంచంలోనే ద్వితీయ బహుమతి సాధించారన్నారు. ఈ సంవత్సరం కూడా విద్యార్థులు మంచి ప్రదర్శనలు తయారుచేసి ప్రపంచ స్థాయి ముందంజలో నిలవాలని సూచించారు. నేడు ఏ సమాచారం కావాలన్నా గూగుల్లో వెతకడం సర్వసాధారణమైందని, అందుకు భిన్నంగా విద్యార్థులు ఆలోచించి స్వయ ప్రదర్శన ఆకృతులను తయారు చేయాలని ప్రిన్సిపల్ టీ.ఎల్ యన్. శర్మ తెలిపారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో దీనికి అనుగుణంగా విద్యాబోధన కొనసాగటం శుభ పరిణామం అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డీ.జీ.ఎం చేతన్ మాదుర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ఏడుకొండలు వైస్ ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి, ఐ.పీ.ఎల్. ఇంచార్జ్ హరినాథ్ రెడ్డి, ఎం. సత్యనారాయణ, డీన్ కె.వి.ఆర్ నాసా ప్రోగ్రామ్ ఇన్చార్జి సుధాకర్ రెడ్డి, జగదీష్ , రమేష్, వాణి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గెలుపు గుర్రం కర్రీ సత్యనారాయణ

## – కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కర్రీ సత్యనారాయణ

**పెనుపల్లి సూర్య మేజర్ న్యూస్....**



ఏమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్,రాష్ట్ర నేత దయానంద్, ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధికి కృషి చేస్తానని కర్రి సత్యనారాయణ అన్నారు. పెనుబల్లి మండలంలోని కొత్త కారాయగూడెం పంచాయితీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కర్రి సత్యనారాయణ ప్రచారంలో దూసుకుపోతున్నారు. కొత్త కారాయి గూడెం పంచాయతీ పరిధిలోని ఇంటింటికి తిరిగి ప్రచారంలో సర్పంచ్ గా గెలిపించి కొత్త కారాయి గూడెం ప్రజలకు సేవ చేసే భాగ్యం కలించాలని కోరారు. సర్పంచ్ గా సిసి రోడ్లు, డ్రైనేజి లు ఇందిరమ్మ ఇండ్లు, యువతకు ఉపాధి, మంచినీటి సదుపాయం వంటి అభివృద్ధి పనులు పరిస్కరిస్తామని, గ్రామంలోని పారిశుద్యం నిర్మూలించి గ్రామంలోని సమస్యలను పరిష్కరించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి కొత్త కారాయగూడెం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని ప్రజలకు వివరిస్తూ గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. గతంలో గ్రామంలో పేరుకుపోయిన అనేక సమస్యలను పరిష్కరించి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో నిజాయితీకి, నిబద్దతకు, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి, సంక్షేమ పథకాల అమలకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కర్రి సత్యనారాయణ అన్నారు. సర్పంచ్ గా కొత్త కారాయి గూడెం గ్రామ ప్రజలకు సేవ చేసే అదృష్టం కల్పించాలని ఓటర్లను కోరుతూ ఈ ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# హ్యూమన్ రైట్స్ పై అవగాహన సదస్సు

## –ముఖ్య అధితిగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా

**కల్లూరు టౌన్,డిసెంబర్ 10(సూర్య న్యూస్):**





అంతర్జాతీయ హ్యూమన్ రైట్స్ దినోత్సవం సందర్భంగా కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో టీటీడీ కల్యాణ మండపం నందు మంగళవారం హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ఉమెన్స్ వింగ్ అధ్యక్షులు యనుముల రుక్మిణి ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ల అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి సత్తుపల్లి ఎంఎల్ఏ మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ సమాజానికి చేస్తున్న సేవలు హ్యూమన్ రైట్స్ ఉపయోగాలను వివరించారు. హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయం అని అన్నారు.ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన రుక్మిణి యాదవ్ని అభినందించారు. కార్యక్రమంలో రెండు రాష్ట్రాల నుండి 12 మంది సంఘ సేవకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు పసుమర్తి చందర్ రావు,హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు,హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ యనముల రుక్మిణి,హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ స్టేట్ ప్రెసిడెంట్ తెళ్ళూరి చిన్న యేసు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎనుముల రాము తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరు ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

**వేంసూరు సూర్య మేజర్ న్యూస్**



కందుకూరు ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దు తానని బి ఆర్ ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మందపాటి వెంకట్ రెడ్డి కోరారు బుధవారం ప్రచారంలో భాగంగా ఓటర్లతో కలిసి ఆయన మాట్లాడారు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు ఎన్నికల్లో బ్యాట్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు ఈ కార్యక్రమంలో గొర్ల ప్రభాకర్ రెడ్డి జగదీష్ రాయల సత్యం పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీలోకి కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



కాంగ్రెస్ పార్టీ రెబల్ గా విఎం బంజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన భూక్యా రాజా బాబు వార్డు మెంబర్స్ అభ్యర్థులతో కలిసి చేయి వదిలి కారు ఎక్కి బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. విఎం బంజర్ పంచాయితీకి పోటీలో కాంగ్రెస్ పార్టీ నుండి అనుమతిని ఆశించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మరొకరిని ప్రకటించడంతో తన అనుచరులతో కలిసి బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ ఏమ్మెల్యే సండ్రా ఆదేశాలతో గురువారం మాజీ ఏఎంసి చైర్మన్ చెక్కిలాల లక్ష్మణ్ రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. విఎం బంజర్ బిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచి ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చెక్కిలాల లక్ష్మణ్ రావు, మాజీ సర్పంచ్ తేజవత్ తావు నాయక్, షేక్ గౌస్, మారకాల చంటి, వేముల సురేష్, బజ్జురి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# వీవీపీని రద్దు చేయాలి...



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

వైద్య విధాన పరిషత్ (వీవీపీ) ని రద్దు చేయాలని నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. బుధవారం వివివిధ డిమాండ్ల తో కూడిన వినతి పత్రం ను డాక్టర్.రాజేష్ కు అందించారు.ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ...వీవీపీ నుంచి తొలిగించి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ ను ఏర్పాటు చేయాలని కోరారు.ఉద్యోగులకు 010 అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.సెకండరీ హెల్త్ సర్వీసెస్ బలోపేతానికి అవసరమైన సిబ్బంది ని వెంటనే నియమించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు వరకుమారి, ఇందిరా,మాధవి,సంధ్య పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల పర్యవేక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-పోలింగ్ సరళి పరిశీలన కొరకు కలెక్టరేట్ లో 7 స్క్రీన్లు ఏర్పాటు
-360 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు
-సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెబ్ క్యాస్టింగ్ మానిటరింగ్ సెల్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం (సూర్య బ్యూరో):

గ్రామ పంచాయతీ ఎన్నికల పర్యవేక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేస్తున్న వెబ్ క్యాస్టింగ్ మానిటరింగ్ సెల్ ను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మొదటి విడత పంచాయతీ ఎన్నికలు 7 మండలాలకు సంబంధించి జరుగుతున్నాయని, వీటిలో మొత్తం 360 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, 1006 సాధారణ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టామని తెలిపారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళి పర్యవేక్షించేందుకు మండలానికి ఒకటి చొప్పున కలెక్టరేట్ లో మానిటరింగ్ సెల్ లో 7 స్క్రీన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి విడత పోలింగ్ ప్రక్రియను




కలెక్టర్ తో పాటు సాధారణ పరిశీలకులు ఇతర ఉన్నతాధికారులు నిశితంగా పరిశీలించి, సజావు ఎన్నికల నిర్వహణకు పర్యవేక్షణ చేస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలంలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయో లేదో చివరిసారి క్రాస్ చెక్ చేసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, ఈడిఎం దుర్గాప్రసాద్, టెక్నికల్ టీం సభ్యులు హనుమా చారి, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# ప్రాంగణ నియమకాలలో సత్తా చాటారు

-ప్రియదర్శిని మహిళల కళాశాల విద్యార్థినులకు

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:

స్థానిక ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలకు చెందిన విద్యార్థినులు టాటా ఎలక్ట్రానిక్స్ బెంగళూరు సంస్థలో ఉద్యోగ అవకాశాలను పొందారని, మరియు ఇవి సాఫ్ట్ టెక్ సొల్యూషన్స్ తో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకోవడం జరిగిందని కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ ఈ.వీ. సాఫ్ట్ టెక్ సొల్యూషన్స్ ద్వారా టాటా ఎలక్ట్రానిక్స్ లో 52 మంది అసెంబ్లింగ్ ఆపరేషన్స్ మరియు టెస్టింగ్ ఇంజనీర్లుగా ఎంపికవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు, మా విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను మెరుగుపరుచుకోవడం ద్వారా అగ్రశ్రేణి బహుళజాతి సంస్థలలో స్థానం పొందేలా శిక్షణ ఇవ్వడానికి మరియు సన్నద్ధం చేయడానికి మేము కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ మా విద్యార్థులు అగ్రశ్రేణి కంపెనీలలో స్థానాలు దక్కించుకోవడం చూసి నేను చాలా గర్వపడుతున్నాను, ఇది వారి కృషి, అంకితభావం మరియు మేము అందించే విద్య నాణ్యతకు నిదర్శనం. ఈ విజయం వారి వ్యక్తిగత విజయాన్ని మాత్రమే కాకుండా, మా అధ్యాపకులు, సిబ్బంది మరియు వారి వృద్ధిని పెంపొందించే సహాయక సమాజం యొక్క సమిష్టి ప్రయత్నాలను కూడా ప్రతిబింబిస్తుందని మొత్తం 180 మంది రిజిస్టర్ చేసుకోగా, మొదటి రౌండ్ రాత పరీక్షలు 151 మంది, రెండో రౌండ్ టెక్నికల్ ఇంటర్వ్యూలో 88 మంది మూడవ రౌండ్ హెచ్ఆర్ లో 60 మంది కి గాను 52 మంది 3.5 లక్షల వార్షిక వేతనంతో ఎంపికయ్యారని తెలిపారు. ఈ నియామకాలకు ఈవి సాఫ్ట్ టెక్ సంస్థ ప్రతినిధులు ఆర్ ఉపేందర్ మేనేజింగ్ డైరెక్టర్, టి స్మృతప్రియ హెచ్ఆర్, మరియు సిహెచ్ కళ్యాణ్ హెడ్ సౌత్ టెక్నికల్ ఆపరేషన్స్






నియామకాల ప్రక్రియను పర్యవేక్షించారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ ఈ నియామకాలు మేము అందించే కఠినమైన విద్యా కార్యక్రమం, మా విద్యార్థులు సంపాదించిన విలువైన నైపుణ్యాలు మరియు జ్ఞానం మరియు పరిశ్రమ నాయకులతో మేము పెంపొందించుకున్న బలమైన సంబంధాల ప్రతిబింబమని,మేము విద్యార్థులను ఉద్యోగాలకు సిద్ధం చేయడమే కాదు, భవిష్యత్తులో నాయకులు మరియు ఆవిష్కర్తలుగా మారడానికి అవసరమైన సాధనాలు మరియు మనస్తత్వాన్ని వారికి అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ మన్మోహన్ తివారి, అధ్యాపకులు మరియు ఫైనల్ ఇయర్ విద్యార్థినులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జెండాలు, రంగులు వాడితే చర్యలు

-కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులే అర్హులు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



పెనుబల్లి మండలంలో ఈనెల.17 న జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరువున ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ బలపరిచిన అభ్యర్థులు మాత్రమే కాంగ్రెస్ జెండా, కలర్ ఎమ్మెల్యే దంపతుల ఫోటోలు అలాగే ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు ఫోటోలు పెట్టుకోవడానికి అర్హులని పెనుబల్లి కాంగ్రెస్ మండల పార్టీ ప్రకటించింది. అదేవిధంగా రెబల్ అభ్యర్థులు కానీ ఇండిపెండెంట్ అభ్యర్థులు కానీ కాంగ్రెస్ పార్టీ మూడు రంగులు కానీ ,ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యే దంపతులు ఫోటోలు వాడటానికి అనర్హులు గా ప్రకటిస్తూ ధిక్కరించిన వారిపై తగిన చర్యలకు బాధ్యులు అవుతారని మండల పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు పత్రిక ప్రకటన ద్వారా హెచ్చరించారు.

# కంచి కామాక్షి రూపంలో భక్తులకు దర్శనమిస్తున్న శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారు

కల్లూరు సూర్య టౌన్ న్యూస్ డిసెంబర్ 10 :



మునిసిపాలిటీ పరిధి ఎన్ఎస్పి క్రాస్ రోడ్ తిరువూరు వెళ్లే రోడ్డు ప్రక్కన గల ప్రముఖ శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారి ఆలయ నాలుగవ వార్షికోత్సవ సందర్భంగా 9వ రోజు బుధవారం అమ్మవారు కంచి కామాక్షి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు ఈ సందర్భంగా ఆలయంలో పంచామృతాభిషేకం 21 బిందెలతో మహా జలాభిషేకం మహా నక్షత్ర మంగళ హారతి వంటి పూజ కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు పూజల్లో భక్తులు ఉత్సాహంగా పాల్గొని తీర్థ ప్రసాదాలను సేకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు మేచర్ల నాగమల్లేశ్వరరావు మాణిక్యమ్మ దంపతులు వివిధ గ్రామాల నుండి వచ్చిన అశేష భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిజాయితీపరులకే పట్టం కట్టండి.....

-బీఆర్ఎస్,సీపీఎం



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :

ఖమ్మం రూరల్ ఖమ్మం రూరల్ మండలంలోని 21 పంచాయతీల్లో అత్యధిక భాగం సీపీఎం,బీఆర్ఎస్ పొత్తుల్లో భాగంగా అభ్యర్థులు పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. మండలంలోని పొన్నెకల్, ఎం.వెంకటాయపాలెం,అరేకోడు,కాచిరాజు గూడెం గ్రామాల్లో బీఆర్ఎస్,సీపీఐ,సీపీఐ (ఎంఎల్) బలపర్చిన సీపీఎం అభ్యర్థులు పోటీ చేస్తుండగా మిగిలిన 17 పంచాయితీల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.వీరిని అఖండ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్,సీపీఎం జిల్లా నాయకులు నండ్ర ప్రసాద్,ఉరడీ సుదర్శన్ రెడ్డి అన్నారు.సీపీఎం అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని ఎం.వెంకటాయపాలెం



గ్రామంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే సీపీఎం,బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డబ్బు సంచులతో వచ్చి ఓట్లు కొనాలనుకునే వారికి ప్రజలు తగురీతిలో సమాధానం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి వేగినాటి విజయ్ కుమార్,ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సూర్య
గురువారం 11 డిసెంబర్ 2025

# 20న టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా మహాసభ

- జిల్లా కమిటీ, ఆహ్వానితుల సమావేశంలో నిర్ణయం
- విజయవంతం చేయాల్సిందిగా జర్నలిస్టులకు పిలుపు
- అక్రిడిటేషన్, ఇండ్లస్థలాల పాలసీ వెంటనే ప్రకటించాలి
- మామిడి సోమయ్యకు టీడబ్ల్యూజేఎఫ్ కు సంబంధం లేదు
- ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్, శ్రీనివాసరెడ్డి, ఖదీర్



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా మహాసభలు ఈనెల 20వ తేదీన ఖమ్మంలో నిర్వహించనున్నట్లు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్, జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసరెడ్డి, స్టేట్ అడ్ హక్ కమిటీ సభ్యులు సయ్యద్ ఖదీర్ వెల్లడించారు. యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఖమ్మంలోని మంచికంటి ఫంక్షన్ హాల్ లో బుధవారం ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ, ఆహ్వానితుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. జిల్లాకు చెందిన జర్నలిస్టులతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ పార్టీల నాయకులు, ఆయా రంగాల ప్రముఖులు, ఫెడరేషన్ రాష్ట్ర నాయకులను ఈ మహాసభలకు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. జర్నలిస్టు మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్త అక్రిడిటేషన్ పాలసీని వెంటనే ప్రకటించి, కొత్త కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులు ఎవ్వరికీ అన్యాయం జరగకుండా చూడాలన్నారు. ప్రత్యేక పాలసీ ద్వారా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు హెల్త్ పాలసీ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. మహిళా జర్నలిస్టులకు రాత్రి వేళల్లో ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టు సంఘాలను రద్దు చేస్తూ కేంద్రం తెచ్చిన లేబర్ కోడ్ ను రాష్ట్రంలో అమలు కాకుండా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**జర్నలిస్టులను గందరగోళ పరిచేలా సోమయ్య ప్రకటనలు**

మామిడి సోమయ్యకు టీడబ్ల్యూజేఎఫ్ కు ఎలాంటి సంబంధం లేదని రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ స్పష్టం చేశారు. సంఘం వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన సోమయ్య ను సంఘం నుంచి శాశ్వతంగా తొలగిస్తూ రాష్ట్ర కార్యవర్గం, జనరల్ బాడీ తీర్మానం చేసిందని గుర్తు చేశారు. ఉనికి కోసమే ఆయన జిల్లాల్లో తిరుగుతూ జర్నలిస్టులను గందరగోళపరుస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు జక్కంపూడి కృష్ణ, కోటి శివారెడ్డి, దువ్వా సాగర్, కూరాకుల గోపీ, మానుకొండ రవికిరణ్, ఆవుల శ్రీనివాస్, షేక్ జానీపాష, కొత్త యాకేష్, మధుశ్రీ, దేవేందర్, కరుణాకర్ రెడ్డి, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నిర్ణీత సమయానికి పూర్తి కావాలి

-నాణ్యతలో రాజీ పడొద్దు
-సమస్యలు ఎప్పటికప్పుడు వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేయాలి...-సంబంధిత అధికారులు వాటిని వెంటనే పరిష్కరించాలి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

మధిర మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనుల సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మధిర పట్టణంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు అన్ని నిర్ణత సమయానికి పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్లను డిప్యూటీ సీఎం ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఆయన మధిర క్యాంపు కార్యాలయంలో మధిర మున్సిపాలిటీకి సంబంధించిన అభివృద్ధి పనుల ప్రగతిపై వివిధ శాఖ అధికారులతో సుదీర్ఘంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. కింది స్థాయిలో పనిచేసే అధికారులు సమస్యలను ఎప్పటికప్పుడు వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేయాలి.. ఉన్నతాధికారులు వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను క్వాలిటీ అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ఎప్పుడు మొదలుపెట్టారు? ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయి? నిర్ణీత సమయానికి పనులు పూర్తి కావాలంటే ఏ తరహాలో మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్ స్పందించాల్సిన తీరుపై డిప్యూటీ సీఎం పలు సూచనలు చేశారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని ఎప్పటికప్పుడు థర్డ్ పార్టీ ఏజెన్సీతో క్వాలిటీ చెక్ జరగాలని మున్సిపల్ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు.



పనుల్లో అలస్యం జరిగితే ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితులు ఉంటాయని ఆ పరిస్థితి ఏర్పడవద్దని డిప్యూటీ సీఎం ఆదేశించారు. మధిర మున్సిపల్ కార్యాలయానికి సంబంధించిన నూతన భవన నమూనాలను ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పరిశీలించారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ క్రమంలో స్థానికులు మంచి నీరు, వాహనాల రాకపోకల విషయంలో ఇబ్బం దులు పడకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఒకవైపు మరోవైపు వేగంగా నాణ్యతతో పనులు చేపట్టేందుకు మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్ వారి సిబ్బంది సమన్వయంతో పకడ్బందీ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. మున్సిపల్ వార్డుల వారీగా పరిస్థితిని డిప్యూటీ సీఎం సమీక్షించారు. నిర్లక్ష్యంగా ఉంటే కఠిన నిర్ణయాలు కూడాఉంటాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

# పొన్నెకల గ్రామ శాఖ అధ్యక్షుడిగా వల్లభనేని అశోక్ నియామకం!



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

పొన్నెకల్ గ్రామ శాఖ సమావేశము. మండలకాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి. నూతన గ్రామ శాఖ అధ్యక్షుడు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గింజల నరసింహారెడ్డి మాట్లాడుతూ రేపు జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని, ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని , పేర్కొన్నారు, అనంతరం కార్యకర్తలు అందరూ కలిసి ఏకగ్రీవంగాపొన్నెకల్ గ్రామ శాఖ అధ్యక్షులుగా వల్లభనేని అశోకుని నియామకం చేసుకున్నారు ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన అశోకుని పలువురు అభినందించారు కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి పరచాలని పలువురు కోరారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, నాయకులునాగండ్ల వెంకటేశ్వరరావు, మల్లెల వసంతరావు, శిలా సాగరపు నాగేశ్వరరావు, కిరణ్, ఆనందరావు, నాగయ్య, బోరి గొర్ల రమేష్,G శ్రీనివాస్ రెడ్డి, వల్లభనేని అప్పారావు,బంకనాగేశ్వరరావు, చంద్రశేఖర్, బల్లాల వెంకటేశ్వర్లు, గోపి, రమేష్, వెంకట్ రెడ్డి, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఏసిపి వసుంధర యాదవ్



**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :-**

మండలంలో గురువారం జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పలు సమస్యత్మక పోలింగ్ స్టేషన్లను వైరా ఇన్చార్జి ఏసిపి వసుంధర యాదవ్ బుధవారం సందర్శించారు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రతి ఒక్కరు సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు.ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని, శాంతియుత ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు, స్థానిక ప్రజలకు,రాజకీయ నాయకులు సహకారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐ మధు, స్థానిక ఎస్సై రమేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్వాన్ స్కూల్లో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుక..

- మండల పాస్టర్స్ ఫెల్లోషిప్స్ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుక..



**సింగరేణి సూర్య మేజర్ మండలన్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్10)మండల కేంద్రంలో పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఐక్య సెమీ క్రిస్మస్ వేడుక విద్వాన్ స్కూల్ గ్రౌండ్ లో ఘనముగా జరిగినది. ఈ కార్యక్రమంలో రెవ.చంద్రకాంత్ ప్రసంగించారు,ఈ కార్యక్రమంలో మండల నలుమూలల నుండి విశ్వాసులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు టీ. మధు సుధన్ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ కార్యదర్శి విలియం కేరి జేమ్స్ చాకో పాల్ రాజ్ తన్నీరు పురుషోత్తం జాన్ ప్రకాష్ త్యాగరాజు డేవిడ్ రాజు సుదర్శన్ బాలకృష్ణ లివింగ్టన్ తదితరులు పాల్గొన్నారు..

# పోలింగ్ బూతులకు తరలి వెళ్తున్న ఎన్నికల సిబ్బంది





**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**

మండలంలో గురువారం గ్రామ పంచాయతీలకు జరగనున్న ఎన్నికలకు ఏర్పాటుచేసిన గ్రామ పంచాయతీ పోలింగ్ బూతు లకు ఎన్నికల అధికారులు తరలి వెళ్లారు.మండల ప్రత్యేక అధికారి విజయ్ చంద్ర ఎంపీడీవో సురేంద్ర గ్రామ పంచాయతీల ఎన్నికల అధికారులకు ఎన్నికల సామాగ్రిని పోలింగ్ సిబ్బందికి అందించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను అడిషనల్ కలెక్టర్ శ్రీజ పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ఏర్పాట్లపై మండల ఎన్నికల అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూతులలో ఆదేశించారు మౌలిక సదుపాయాలు సక్రమంగా ఉండే విధంగా అధికారులు చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి విజయచంద్ర ఎంపీడీవో సురేందర్ తహశీల్దార్ మన్నె.ఉషా శారద,ఆర్ ఐలు రవికుమార్,జగదీష్, ఎంవీఐ రాజశేఖర్, ఎంపీ ఓ శ్రీలక్ష్మి,ఆరోలు, జిపిఓలు,గ్రామ కార్యదర్శులు,ఎన్నికల సిబ్బంది,అధికారులు పాల్గొన్నారు.

సూర్య

గురువారం 11 డిసెంబర్ 2025

# పోలీసు బలగాలతో ఫ్లాగ్ మార్చ్

## : అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం



**చింతకాని-సూర్య మేజర్ న్యూస్**

శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించేలా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా స్థానిక పోలీసు బలగాలతో చింతకాని మండలం రామకృష్ణపురం, పాతర్లపాడు గ్రామంలో బుధవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ...గ్రామ పంచాయతీ ఎన్నికలు నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సాగేలా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే నాకా బందీ నిర్వహించిన పోలీసులు.. కీలక పాయింట్లపై నిఘా పెట్టి తనిఖీలు ముమ్మరం చేస్తున్నారని అన్నారు.ముందస్తు ప్రణాళికతో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో కట్టుదిట్టమైన బందోబస్తుకు అవసరమైన సన్నాహాలు చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే పోలీసు సిబ్బంది అనేక ప్రాంతాల్లో వీధుల్లో తిరుగుతూ.. ప్రజల భద్రతకు భరోసా కల్పిస్తూనే..ఎన్నికలను ప్రశాంతయుతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని, అసాంఘిక శక్తులకు సహకరించ వద్దని కోరుతున్నామని అన్నారు.ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా నచ్చిన వ్యక్తికి, ఓటువేసే ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు పోలీస్ యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని పెర్కొన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎప్పటికప్పుడు



తనిఖీలు నిర్వహించడం ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే నేరచరితులను బైండోవర్ చేశామని తెలిపారు. అక్రమ మద్యం, నగదు, కానుకల రవాణాను చెక్ పెట్టేందుకు చెక్ పోస్టుల ద్వారా నియంత్రించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు ,బ్లూకోల్డ్ బృందాలు నిరంతరం ప్రజలకు అందుబాటులో వుంటూ విధులు నిర్వహిస్తున్నట్లు పెర్కొన్నారు.

# బోనకల్ మండలంలో పోలీసు బలగాలతో ఫ్లాగ్ మార్చ్

## -: అడిషనల్ డీసీపీ లా&అర్డర్



**బోనకల్-సూర్య మేజర్ న్యూస్**





గ్రామ పంచాయతీ ఎన్నికలలో ప్రజల భద్రతకు భరోసా కల్పి స్తూ.. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకు నేందుకు, ఫ్లాగ్ మార్చ్ నిర్వహి స్తున్నట్లు అడిషనల్ డీసీపీ లా&అర్డర్ ప్రసాద్ రావు తెలి పారు. నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా పోలీసు బలగాలతో బోనకల్ మండలం ఎల్. గోవిందపురం గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లా డుతూ... గ్రామ పంచాయతీ ఎన్నికలు నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సాగేలా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముందస్తు ప్రణాళికతో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో కట్టుదిట్టమైన బందోబస్తుకు అవసరమైన సన్నాహాలు చేపట్టినట్లు తెలిపారు.

అందులో భాగంగానే పోలీసు సిబ్బంది అనేక ప్రాంతాల్లో వీధుల్లో తిరుగుతూ.. ప్రజల భద్రతకు భరోసా కల్పిస్తూనే..ఎన్నికలను ప్రశాంతయుతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని, అసాంఘిక శక్తులకు సహకరించ వద్దని కోరుతున్నామని అన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా నచ్చిన వ్యక్తికి, ఓటువేసే ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు పోలీస్ యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని పెర్కొన్నారు.నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు ,బ్లూకోల్డ్ బృందాలు నిరంతరం ప్రజలకు అందుబాటులో వుంటూ విధులు నిర్వహిస్తున్నట్లు పెర్కొన్నారు.

# పంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు

## - అడిషనల్ డీసీపీ లా & అర్డర్





**రఘునాథపాలెం-సూర్య మేజర్ న్యూస్**

గురువారం జరగనున్న మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఖచ్చితమైన ప్రణాళికతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు అడిషనల్ డీసీపీ లా &అర్డర్ ప్రసాద్ రావు తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు రఘునాథపాలెం మండలం గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ బందోబస్తు, రూట్ మొబైల్ బందోబస్త్, పోలింగ్ స్టేషన్ బందోబస్త్ సిబ్బంది యొక్క విధివిధానాలపై అవగాహన కార్యక్రమాన్ని రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ముందస్తు భద్రత ఏర్పాట్లతో ఏ చిన్న సంఘటనకు అస్కారం లేకుండా ఏర్పాటు చేసిన బందోబస్త్ నేపథ్యంలో పోలీస్ సిబ్బందికి అప్పగించిన భాద్యతలు సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల పర్యవేక్షణ అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా ఎన్నికల బందోబస్త్ ను విజయవంతం చేయాలని సూచించారు.

**శాంతి భద్రతల దృశ్య**

ఎన్నికల ఫలితాలు వెల్లడించిన అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతులు లేదని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ని ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. గ్రామాలలో ఏదైనా ఘర్షణ వాతావరణం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, టౌన్ ఏసీపీ రమణమూర్తి, సిఐ ఉస్మాన్ షరీఫ్ పాల్గొన్నారు.

# మొదటి విడత పోలింగ్‌కు కట్టుదిట్టమైన భద్రత

## -: ఏసీపీ వసుంధర యాదవ్





**మధిర-సూర్య మేజర్ న్యూస్....**

గ్రామ పంచాయతీ మొదటి విడత పోలింగ్ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ అన్నారు. మధిర మండలం మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల పురస్కరించుకొని ఎన్నికల బందోబస్త్ కు కేటాయించిన పోలీస్ సిబ్బంది యొక్క విధివిధానాలపై అవగాహన కార్యక్రమం మధిరలో నిర్వహి ంచారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ..పోలింగ్, ఓట్ల లెక్కింపు సమయంలో పోలీస్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకొవాల్సిన ముందస్తు బందోబస్తు చర్యలు చేయాలన్నారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులు గ్రామాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, పోలీస్ కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో గుంపులుగా లేకుండా జాగ్రత్తపడాలన్నారు. పోలింగ్ కేంద్రాలోకి ఓటర్లు వచ్చి వేళ్ళే మార్గాలలో వాహనాలు పార్కింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. ఏదైన సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులను సమచారం ఇవ్వడంతో పాటు అదనపు పోలీసు బలగాలను రప్పించుకోవాలన్నారు. కార్యక్రమంలో సిఐ రమేష్, ఎస్సై లక్ష్మి భార్గవి పాల్గొన్నారు.

# నారం దిలీప్ గెలుపు... పాత ఆల్లిగూడెం అభివృద్ధికి మలుపు





**అశ్వారావుపేట ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–** అశ్వారావుపేట మండలం పాత ఆల్లిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానానికి బీఆర్ఎస్ పార్టీ తరఫున నారం దిలీప్ కత్తెర గుర్తుపై బరిలో దిగారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవల విడుదల చేసిన జాబితాలో గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం కత్తెర సహా పలు గుర్తులు ప్రకటించిన నేపథ్యంలో ఈ గుర్తుపై దిలీప్ పోటీ చేస్తున్నారు.గ్రామంలో తాగునీటి సమస్యలు, దెబ్బతిన్న రహదారులు, డ్రైనేజ్ కాలువలు, విద్యుత్ దీపాల వంటి ప్రాథమిక సౌకర్యాల మెరుగుదలకే తన ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు దిలీప్ తెలిపారు. పాత ఆల్లిగూడెంను పూర్తి స్థాయి అభివృద్ధి గ్రామంగా నిలపడం లక్ష్యంగా తన ప్రణాళికలు సిద్ధమయ్యాయని, ప్రజలు ఒక్కో ఓటు కత్తెర గుర్తుకు వేస్తే అభివృద్ధికి నడికట్టు పడుతుందని ఆయన పేర్కొన్నారు. బిఆర్ఎస్ స్థానిక నాయకులు, కార్యకర్తలు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ దిలీప్‌కు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అభివృద్ధి పనులకు నిధుల సమీకరణ, ప్రభుత్వ పథకాల అమలు, బలహీన వర్గాల సంక్షేమం పై దిలీప్ చేసిన హామీలతో యువత, మహిళలు సానుకూలంగా స్పందిస్తున్నట్లు పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. గ్రామంలో జరుగుతున్న ఎన్నికల ప్రచారం రోజురోజుకు వేడెక్కుతోంది. నారం దిలీప్ గెలుపు పాత ఆల్లిగూడెం అభివృద్ధికి కొత్త మలుపు తీసుకొస్తుందనే నమ్మకం ప్రజల్లో వ్యక్తమవుతోంది. గ్రామ సమస్యలను సమగ్రంగా తెలుసుకుని, ప్రతి వాడలో అభివృద్ధి పనులు చేపడతానని దిలీప్ హామీ ఇస్తున్నారు.

# వినాయకపురం గ్రామ పంచాయతీలో రాజకీయ సందడి



**స్వతంత్ర అభ్యర్థి బేతం విజయలక్ష్మిపై ప్రజల దృష్టి**



**అశ్వారావుపేట ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలో అతి పెద్ద గ్రామ పంచాయతీగా పేరుగాంచిన వినాయకపురంలో ఈ సారి ఎన్నికల వేడి రసవత్తరంగా ఉంది. మొత్తం 2,390 మంది ఓటర్లు ఉన్న ఈ గ్రామంలో చాలాకాలం తర్వాత ప్రజల్లో కొత్త నాయకత్వం అవసరం అనే భావన బలపడుతోంది.ఇంతకుముందు ఉమ్మడి అసుపాక గ్రామ పంచాయతీగా ఉన్న రోజుల్లో దాదాపు 25 సంవత్సరాలుగా సర్పంచ్ పదవి ఎప్పుడు ఎస్ టి రిజర్వేషన్‌లోనే ఉండగా, అదే రెండు వర్గాలకు పగ్గాలు దక్కుతూ వచ్చాయి. వినాయకపురం పంచాయతీగా విడిపోయిన తర్వాత కూడా అదే కొనసాగింది.ఈసారి నాయకపోడు కుల ప్రజలకు అవకాశాలు కోల్పోతున్నాయనే అభిప్రాయంతో గ్రామస్తులు స్వతంత్ర అభ్యర్థి బేతం విజయలక్ష్మిని ఎన్నికల బరిలోకి దించారు. బ్యాట్ గుర్తుతో పోటీ చేస్తున్న ఆమె గ్రామ ప్రజల్లో విస్తృతంగా చర్చకు దారి తీస్తున్నారు. ప్రజల విశ్వాసం అందుకుంటూ ఆమె ప్రచారం రోజురోజుకూ ఊపం అందుకుంటోంది. అశ్వారావుపేట మండలంలో మొత్తం 27 గ్రామ పంచాయతీలు ఉండగా, వాటిలో అతి పెద్దదైన వినాయకపురం ఈసారి రాజకీయంగా హాట్‌స్పాట్‌గా మారింది. మార్పు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, కొత్త సర్పంచ్ రావాలనే తపన స్పష్టంగా కనిపిస్తోంది.ప్రచార కార్యక్రమాల్లో బిర్రం వెంటేశ్వరరావు, ఉప్పల ప్రసాద్, మురళి, బేతం రాము, కక్కిరాల నాగరాజు, సింగలదేవి దుర్గారావు, తాతరావు, రామినేని సురేష్, బత్తుల తిరుమలేష్ తదితర స్థానిక నాయకులు, వార్డ్ సభ్య అభ్యర్థులు పాల్గొన్నారు.

# గెలుపే దిశగా జూపల్లి వ్యూహం





**27 పంచాయితీలకు అన్నీ తానే అయి భరోసా**

**ఎన్నికల వ్యూహ ప్రతి వ్యూహాలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం**

**సర్పంచ్ వార్డ్ మెంబర్లు గెలిచేలా జూపల్లి వ్యూహ ప్రతి వ్యూహాలు**

**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రజలకు భరోసా ఇవ్వటం.. అందులో సక్సెస్ అవ్వటం జూపల్లి రమేష్ బాబుకు ఎప్పటికీ సాధ్యమైన పనే అని గతంలో ఆయన ప్రాతినిధ్యం వహించిన ఎన్నికలు చెప్తూనే ఉన్నాయి. నేరుగా బూత్ స్థాయిలో పర్యటనలు చేసి, ప్రతి పంచాయితీ సమస్యలను వినడానికి ఫోకస్ చేస్తున్నారు. స్థానిక నాయకులను వారితో పాటుగా, నేరుగా ప్రజలతో ముచ్చటించి, ప్రభుత్వం స్కీములు, నిధుల వినియోగం, రాబోయే పనులపై క్లారిటీ ఇస్తూ భరోసా కల్పిస్తున్నారు. 27 పంచాయితీలకు "అన్నీ తానే" భరోసాఎంపిక చేసిన 27 పంచాయితీలను కీ సెగ్మెంట్‌గా తీసుకుని, వాటిలో అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచారం, ఎలక్షన్ డే నిర్వహణ వరకు అన్ని బాధ్యతలను వ్యక్తిగతంగా మానిటర్ చేస్తూ పోతున్నారు. 27 పంచాయితీలలో రెండు ఏకగ్రీవం కాగా మిగిలిన 25 పంచాయితీలో 1-2 బలమైన స్థానిక నేతలను "ఆంకర్‌లా" నిలబెట్టి, వారికి నేరుగా రోజువారీ గైడెన్స్ ఇస్తూ, ఫిర్యాదులు వెంటనే పరిష్కరించే వ్యవస్థను తీసుకొచ్చారు. కార్యకర్తలకు ఎన్నికల దిశా నిర్దేశం,ప్రతి గ్రామంలో బూత్ కమిటీలు, ఏర్పాటు చేసి ప్రజలను బలోపేతం చేయాలని, ఓటర్ల జాబితా మైక్రో లెవల్‌లో పరీక్షించాలని కార్యకర్తలకు సూచనలు ఇస్తున్నారు. ఒక ప్రణాళికతో వార్డు వారీగా స్ట్రాటజీ మీటింగ్‌లు నిర్వహిస్తున్నారు. సర్పంచ్, వార్డ్ మెంబర్ గెలుపు కోసం ప్రత్యేక వ్యూహాలే రచించినట్లు తెలుస్తుంది. ఏకగ్రీవంగా గెలిచిన పరిస్థితిని బ్లూ ప్రింట్‌గా తీసుకుని, తానే భరోసా ఇచ్చిన పంచాయితీల్లో కూడా కనీసం 2సీట్లు ఏకగ్రీవం అయ్యిన విషయం తెలిసిందే. అదే విధానంతో గెలుపే లక్ష్యంతో పని చేస్తున్నారు. అభివృద్ధి వాగ్దానాలు, రేషన్, పెన్షన్, పథకాల అందుబాటు, స్థానిక సమస్యల పరిష్కారం వంటి అంశాలను ప్రధాన ఆయుధంగా తీసుకుని, ప్రతిపక్షం దూషణలకంటే పాజిటివ్ క్యాంపెయిన్‌పై దృష్టిపెట్టినట్లు తెలుస్తుంది. జూపల్లి రమేష్ దృష్టిపెట్టిన ఎన్నిక ఇంతవరకు మిస్ కాలేదు సక్సెస్ అయ్యారు. మరి ఈ ఎన్నికలు ఆయన వ్యహ ప్రతివ్యూహాల పై ఈనెల 14 న వెలువడే తుది ఫలితాల కోసం వేచి చూడాలి.

# ఏకగ్రీవమైన దామరతోగు పంచాయతీ



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** గుండాల మండలంలో మరో పంచాయతీ ఏకగ్రీవం అయింది. మండల పరిధిలోని దామరతోగు గ్రామపంచాయతీ ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారులు బుధవారం ప్రకటించారు. సర్పంచుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కల్తీ కృష్ణారావు, ఉప సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కల్తీ సత్యవతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 8 వార్డు స్థానాలకు బిఆర్ఎస్ పార్టీ 5 వార్డు స్థానాలు, కాంగ్రెస్ పార్టీ రెండు వార్డు స్థానాలు సిపిఐ పార్టీ ఒక వార్డు స్థానాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వార్డు మెంబర్లుగా కల్తి రవీందర్, మొక్కటి పాపమ్మ, కుంజ వేణు, కొమరం కృష్ణవేణి, కొమరం మహేందర్, రాజం రాకేష్, కొమరం రమేష్ లు ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు.

# అశ్వరావుపేటలో అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ పర్యటన





**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ బుధవారం అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో విస్తృత పర్యటన నిర్వహించారు. మూడు వారాలపాటు మున్సిపల్ కమిషనర్‌గా తాత్కాలిక బాధ్యతలు స్వీకరించనున్న ఆయన, పర్యటనలో మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న పరిపాలన, రికార్డులను పరిశీలించి కమిషనర్ బి. నాగరాజుతో సమావేశమయ్యారు. పట్టణంలోని పలు వార్డులను పరామర్శించిన సౌరబ్ శర్మ, శానిటేషన్ పనుల నిర్వహణపై గృహ యజమానులతో మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యలు, ఇంటి పన్నుల చెల్లింపుల పరిస్థితిని తెలుసుకున్నారు. పట్టణ పరిశుభ్రత, పన్నుల వసూళ్ల మెరుగుదల దిశగా తగిన అధికారులకు సూచనలు ఇచ్చారు. పర్యటనలో భాగంగా దొంతుకుంట చెరువు, మినీ క్రీడా ప్రాంగణం ప్రాంతాలను కూడా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నగరంలోని మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రస్తుత పరిస్థితులను సమీక్షించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అసిస్టెంట్ కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ బి. నాగరాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదరించి గెలిపిస్తే.. అభివృద్ధి చేసి చూపిస్తా...

**కత్తెర గుర్తుకు ఓటెయ్యండి...**

**అన్నపురెడ్డిపల్లి సర్పంచ్ అభ్యర్థి లాకావత్ లక్ష్మి ని గెలిపించండి..**

**హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు..**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** గ్రామ ప్రజలు ఆదరించి స్వతంత్ర అభ్యర్థి గా సర్పంచ్ లాకావత్ లక్ష్మిని గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని శివాలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకులు, హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు అన్నారు. బుధవారం గ్రామంలో సర్పంచ్ , వార్డ్ అభ్యర్థులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాకావత్ లక్ష్మి గ్రామ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటదని, మచ్చలేని కుటుంబ వారసురాలిగా వచ్చిందని, తన కుటుంబం గతంలో 30 సంవత్సరాలు సర్పంచ్ గా పరిపాలించి, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేశారని, గ్రామాభివృద్ధి తప్ప సొంత అభివృద్ధి తెలియని కుటుంబ వార్సరాలన్నారు. ఆమె గుర్తు కత్తెర గుర్తు అని, ఆ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి లాకావత్ లక్ష్మి మాట్లాడుతూ. హరిహర పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఆలయాల అభివృద్ధి ప్రదాత, శివాలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని, అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో ముందుంటానన్నారు. గ్రామ ప్రజలకు నిస్వార్ధంగా సేవ చేయలన్న సంకల్పంతో సర్పంచ్ బరిలో నిలిచానని, అన్ని వర్గాల ప్రజలు ఆదరించి ఆశీర్వదించి కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డ్ అభ్యర్థులు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి పాటుపడే బానోత్ జయను గెలిపిద్దాం

## జయ ఉంగరం గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి భారీ ఆధిక్యం సాధిద్దాం

## నర్సాపురం ప్రజలకు బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు పిలుపు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని పడమట నర్సాపురం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేస్తున్న బానోత్ జయ ను భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర బిజెపి పార్టీ నాయకులు,ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కోరారు. గ్రామంలో జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ, బిఆర్ఎస్, టీడీపీ పార్టీలు బలపరిచిన అభ్యర్థి బానోతు జయ కు సంపూర్ణ మద్దతు ఉంటుందని తాండ్ర వినోద్ రావు ప్రకటించారు. బానోతు జయ అభ్యర్థిత్వాన్ని బిజెపి పార్టీ బలపరుస్తుందని తెలిపారు. జయ విజయాన్ని కాంక్షిస్తూ త్వరలో ప్రచారం నిర్వహిచనున్నామని పేర్కొన్నారు. పడమటి నర్సాపురం గ్రామ పంచాయతీ అభివృద్ధి, నిత్యం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండె బానోత్ జయ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఉంగరం గుర్తు పై ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి భారీ ఆధిక్యంతో గెలిపించాలని వినోద్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు భూక్యా రమేష్ ,రామారావు,నాగ శ్రీను, భుక్య రవి, సురేష్, వెంకట్రాం, రామకోటి, మాన్సింగ్, టిక్యా, సురేష్, తిరుమల రావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పాత విద్యుత్ స్తంభాలను మార్చండి

## విద్యుత్ శాఖ వారికి18వ వార్డు

## ప్రజల విజ్ఞప్తి



**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –** పట్టణంలోని 18వ వార్డు ఆం బజార్, కళాసి బస్తి, పటేల్ చౌక్ ప్రాంతాల్లో 50 – 60 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఐరన్ విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరుకొవడం మూలంగా ప్రజలకు ప్రాణాపాయం కలిగే పరిస్థితి ఉంది. ఎప్పుడు కూలి కింద పడతాయోనేనన్న భయంతో స్థానిక ప్రజలు, వ్యాపారస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం 18వ వార్డ్ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు నరేంద్రుల అను బాబు ఆధ్వర్యంలో పట్టణ విద్యుత్ శాఖ ఏ.ఈ. సతీష్ కు వినతి పత్రం అందజేశారు. పాత ఐరన్ స్తంభాలను తొలగించి, వాటి స్థానంలో నూతన సిమెంట్ విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన ఏ.ఈ. సతీష్ మాట్లాడుతూ పటేల్ చౌక్, ఆం బజార్, కళాసి బస్తి, స్టేట్ బ్యాంక్ మార్గంతో పాటు పలు గల్లీల్లో ఉన్న ప్రమాదకర స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభాలను గుర్తించి తొలగింపునకు తక్షణ చర్యలు చేపడతామని తెలిపారు. ఈ పనుల్లో ప్రజలు, వ్యాపారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోండి

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

## సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రత పెంపు

## డీఎస్పీ రవీందర్ రెడ్డి





**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం జెడ్పీ హైస్కూలు ఆవరణలో ఎన్నికల ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. మణుగూరు మండలంలో గురువారం తొలివిడత జరగనున్న14 పంచాయతీల ఎన్నికల సిబ్బందికి ఎన్నికల సామగ్రిని ఎంపీడీఓ శ్రీనివాసరావు అందజేశారు. మణుగూరు సబ్ డివిజన్ లోని మణుగూరు, పినపాక, అశ్వాపురం, కరకగూడెం మండలాల్లో ఏడుగురు సి ఐ లు,పదహారు మంది ఎస్సైలతో సహా మొత్తం 530 మందితో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఏర్పాట్లు చేసినట్లు డిఎస్పీ తెలిపారు. మణుగూరులోని సమితి సింగారం మేజర్ గ్రామ పంచాయతీ..పినపాక మండలంలోని ఏడూళ్ల బయ్యారం, సితంపేట, జానంపేట పంచాయతీలు సమస్యాత్మకమైనవిగా గుర్తించి అక్కడ భద్రతను మరింత పెంచనున్నామన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని కోరారు. డిఎస్పీతో తహశీల్దార్ అద్దంకి నరేష్, సిఐలు పాటి నాగబాబు, కరుణాకర్, ఎస్సైలు నగేష్, శ్రావణ్ లు ఉన్నారు.

# నేడు జరగనున్న భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం





మీడియాకు వెల్లడించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాచలం ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్) –** భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల సామాగ్రిని సెక్టార్లవారీగా సంబంధిత పోలింగ్ స్టేషన్లకు భద్రత నడుమ సిబ్బందిని తరలించడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటైల్ తెలిపారు. బుధవారం భద్రాచలం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తో కలిసి పోలింగ్ సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చి వారి వారి పోలింగ్ స్టేషన్ లకు పంపిన అనంతరం ఆయన మాట్లాడుతూ గురువారం జరిగే భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పోలింగ్ స్టేషనులకు ప్రత్యేక పోలీస్ భద్రత నడుమ పూర్తిస్థాయి సెక్యూరిటీతో ఆయా సెక్టార్లకు పంపించడం జరిగిందని కలెక్టర్ తెలియజేశారు. ప్రతి సెక్టార్ రూటులవారీగా పోలింగ్ స్టేషన్లను బట్టి సిబ్బందిని చేరవేయడానికి 20 టాటా మ్యాజిక్ వాహనాలతో పది లొకేషన్లలో ముగ్గురు రూట్ ఆఫీసర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, 60 పోలింగ్ స్టేషన్లకు గాను, 60 పోలింగ్ స్టేషన్ కు 60 పిఓ లు,240 ఓపిఓ లు మరియు రిజర్వ్గా 50 మంది పోలింగ్ సిబ్బందిని కూడా నియమించడం జరిగిందన్నారు. ఎన్నికల విధులకు వెళ్లే పోలింగ్ స్టేషన్ల సిబ్బందికి చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, అలాగే పోలింగ్ స్టేషన్లలో కరెంటు, మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగిందని, పోలింగ్ స్టేషన్లలో నియమించబడ్డ సిబ్బందికి ముందుగా పోలింగ్ మెటీరియల్ అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. వారు సామాగ్రి సరిచూసుకున్న అనంతరం గ్రామపంచాయతీ జిల్లా రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు సహాయ ఎన్నికల అధికారి నారాయణ సమక్షంలో పోలీస్ స్టేషన్ నుండి బ్యాలెట్ బాక్సులు తీసుకొని వచ్చి పోలింగ్ సిబ్బందికి అందించడం జరిగిందని చెప్పారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో పోలింగ్ సిబ్బందికి అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, సంబంధిత పోలింగ్ సిబ్బంది వారి వారి పోలింగ్ స్టేషన్లకు చేరుకున్న తర్వాత 11 న జరిగే ఓటింగ్ ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ఈరోజు సాయంత్రం వరకు పూర్తి చేసుకోవాలని, 11 వ తేదీ ఉదయం సెక్టరల్ ఆఫీసర్లు, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ కు సిల్ వేసి ఉదయం ఏడు గంటలకు ఓటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి ఏ చిన్న సమస్య వచ్చినా సంబంధిత సెక్టరల్ అధికారికి, ఏఆర్ఓకి తెలియజేయాలని అన్నారు. పోలింగ్ ఏజెంట్ల ద్వారా టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు గురించి సమస్య వస్తే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కరించుకోవాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైన దగ్గర్నుండి అన్ని పోలింగ్ స్టేషన్ ల నుండి గంటకు ఒకసారి పోలింగ్ సరళిని తప్పనిసరిగా ఏఆర్ఓకి తెలియజేయాలన్నారు. పోలింగ్ సెక్టరల్ అధికారుల నుండి మొదలుకొని పి ఓ లు, ఏపీవోలు ,ఓపిఓలు,పోలింగ్ స్టేషన్లో వివిధ పనులకు నియమించిన సిబ్బంది అందరూ కలిసికట్టుగా ఉండి గ్రామపంచాయతీ పోలింగ్ ప్రక్రియ ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, ఆర్ఐలు, ఎంపీడీవో, రెవెన్యూ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్





**భద్రాచలం ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)–** దుమ్ముగూడెం మండలం బొజ్జిగుప్పలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సందర్శించి పాఠశాల నిర్వహణ, బోధన ప్రమాణాలు, విద్యార్థుల నేర్పును సమగ్రంగా పరిశీలించారు. పర్యటనలో కలెక్టర్ తరగతి గదులు సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా స్థాయి, హాజరు, పాఠశాలలో అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలపై వివరాలు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కిషన్ షెడ్ ఆవరణలో పెంచుతున్న వివిధ రకాల మొక్కలను పరిశీలించి వాటి పరిరక్షణ, సంరక్షణ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులు స్వయంగా నిర్వహిస్తున్న ఈ చర్య పర్యావరణ పరిరక్షణలో భాగంగా చిన్నారుల్లో మంచి అలవాట్లను పెంపొందిస్తుందన్నారు. పాఠశాల ప్రాంగణంలోని పచ్చదనం, పర్యావరణ శుభ్రత పట్ల ఉపాధ్యాయులు చూపుతున్న శ్రద్ధను ఆయన అభినందించారు. అలాగే కలెక్టర్ విద్యార్థుల రీడింగ్, రైటింగ్ స్కిల్స్‌ను ప్రత్యేకంగా పరీక్షించి, వారు చదివే స్థాయి, అక్షరాల గుర్తింపు, వాక్య నిర్మాణం వంటి అంశాల్లో వారి సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులు పఠనంలో మరింత నైపుణ్యం సాధించేలా తరగతి గదుల్లో రోజువారీ రీడింగ్ యాక్టివిటీలను నిర్వహించాలని ఉపాధ్యాయు లకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు రాయడం.. చదవడం నైపుణ్యాలతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకునేలా పాఠశాలలో సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. క్రీడలు, విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ఉల్లాసాన్ని ఇస్తాయని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించే భాగంగా వారికి నోట్‌బుక్స్, పెన్నులను అందజేసి, క్రమం తప్పకుండా చదువులో ముందుకు సాగాలని ప్రోత్సాహించారు. విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడిన ఆయన, ప్రతిరోజూ పాఠశాలకు హాజరై పాఠాలు నేర్చుకునే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ బుజ్జి గొప్ప గ్రామంలో గత సంవత్సరం ఏరు ఫెస్టివల్ లో భాగంగా చేపట్టిన విధంగానే గిరిజన సాంప్రదాయాలు ఆదివాసీల ఆవాసాలు, ఆహార అలవాట్లను బాహ్య ప్రపంచానికి తెలిసే విధంగా ఈ సంవత్సరం కూడా ఏర్పాట్లు చేయాలని దానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఉపాధ్యాయులు వసంతరావు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలకు విస్తృత ఏర్పాట్లు



**భద్రాచలం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాచలం గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో విస్తృత ఏర్పాట్లు చేసినట్లు తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, మండల అభివృద్ధి అధికారి నారాయణ తెలిపినారు. భద్రాచలం గ్రామ పంచాయతీ పరిధిలో 60 కేంద్రాలు ఉన్నట్లు, 10 లొకేషనలలో ఎన్నికలు జరుగనున్నట్లు తెలిపారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ పోలీస్ శాఖ వారితో బందోబస్త్ ఏర్పాట్లు చేశామని, అన్ని రాజకీయ పక్షాల ప్రతినిధులు ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎమ్మార్వో దనియాల వెంకటేశ్వర్లు , ఎండిఓ నారాయణలు కోరారు.

# జోరందుకున్న ఎన్నికల ప్రచారం

### వాగ్దానాలతో ఓటర్లను ఆకర్షిస్తున్న అభ్యర్థులు



**ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)** – నామినేషన్ల విత్ డ్రాల గడువు బుధవారం ముగియడంతో బరిలో నిలిచిన సర్పంచులు, వార్డు మెంబర్లు గురువారం నుండి ప్రచారాని తెరలేపారు.ఇల్లందు మండలంలోని 29 గ్రామపంచాయతీలలో సుభాష్ నగర్, ధనియాలపాడు సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం కాగా మిగతా స్థానాలలో ద్విముఖ, త్రిముఖ పోటీ నెలకొంది.అదేవిధంగా పలు పంచాయతీలలో కొందరు వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.కాగా మిగిలిన స్థానాలలో పోటీ నెలకొనడంతో పచారాన్ని ముమ్మరం చేశారు. ఆర్థిక స్తోమత గల సర్పంచులు, వార్డు మెంబర్లు ఫ్లెక్సీలతో కూడిన ప్రచార వాహనాలను ఏర్పాటు చేసుకొని, మైక్ పెర్మిషన్ తో ఆయా ప్రాంతాలలో ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా కొందరు అభ్యర్థులు ఓటర్లను ఆకర్షించేందుకు వివిధ రకాల వాగ్దానాలను చేసి ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుండగా మరికొందరు ఇంటింటికి వెళ్లి ఓటర్లకు దండం పెడుతూ ఓట్లు అడుగుతున్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ , న్యూ డెమోక్రసీ పార్టీల ప్రాబల్యం ఉన్న పంచాయతీలలో ఆయా పార్టీల కార్యకర్తలు, నాయకులు తమ ఓట్లను కాపాడుకునేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు.కాగా తెలుగుదేశం పార్టీ తరపున విజయలక్ష్మి నగర్ పంచాయతీ సర్పంచి స్థానంతో పాటు వార్డు కు, బాలాజీ నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఒక వార్డుకు పోటీ చేస్తున్నారు. అదేవిధంగా సిపిఐ పార్టీ నుండి సుభాష్ నగర్, విజయలక్ష్మి నగర్, బాలాజీ నగర్, ఇందిరానగర్ గ్రామపంచాయతీలలో వార్డు సభ్యులుగా బరిలో ఉన్నారు. అదేవిధంగా సిపిఎం పార్టీ నుండి తిలక్ నగర్ సర్పంచ్ స్థానంతో పాటు కొన్ని వార్డ్ మెంబర్ల స్థానాలకు పోటీ చేస్తున్నారు.

# స్వీయ రక్షణే...శ్రీరామరక్ష







### సెల్ ఫోన్ డ్రైవింగ్ అతి ప్రమాదం

### ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

### ఏరియా జిఎం దుర్గం రాంచందర్

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**– స్వీయ రక్షణే..శ్రీ రామరక్ష అని..సెల్ ఫోన్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమని..ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని ఏరియా జి ఎం దుర్గం రాంచందర్ స్పష్టం చేశారు. ఏరియాలోని పీకే ఓసి%-%2 లో నిర్వహించిన 56వ రక్షణ పక్షోత్సవాల సందర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు.కన్వీనర్ సి హెచ్. వెంకటరమణ నేతృత్వంలో బుధవారం ఉదయం రక్షణ తనిఖీ బృందం పీకే ఓసి%-%2 ను సందర్శించింది. ఈ సందర్భంగా రక్షణ సందేశం నాటిక ఆలోచింపజేసి అందరినీ ఆకట్టుకుంది.ప్రమాదాల నివారణకు ప్రతి ఉద్యోగి స్వీయ రక్షణతో పాటు తోటి ఉద్యోగుల భద్రతకూ బాధ్యత వహించాలని,ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,సెల్ఫోన్ డ్రైవింగ్ పూర్తిగా మానుకోవాలని సూచించారు.ఎల్లప్పుడూ అప్రమత్తతతో రక్షణ ప్రమాణాలను పాటించాలన్నారు.అలాగే సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ , స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ల ప్రకారం ప్రమాద రహిత సింగరేణి సాధ్యమవుతుందని తెలిపారు.అనంతరం కన్వీనర్ వెంకటరమణ మాట్లాడుతూ రక్షణ ఇంటినుంచే ప్రారంభమవుతుందని,తెలిసిన రక్షణ నియమాలను ఆచరణలో పెట్టడమే నిజమైన శిక్షణ అని పేర్కొన్నారు.భారీ యంత్రాల నిర్వహణలో ఉండే ప్రమాదాల నివారణపై డ్రైవర్లు, ఆపరేటర్లకు ఆయన పలు సూచనలు చేశారు.రక్షణకు సంబంధించిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పిన కార్మికులను బహుమతులతో ప్రోత్సహించారు.అనంతరం మాజీ సింగరేణి కార్మికుడు యస్.డి. నాసర్ పాషా రచనా, దర్శకత్వంలో కళాకారులు ప్రదర్శించిన రక్షణ సందేశం నాటిక అందర్నీ ఆకట్టుకుంది.విద్యుత్ ప్రమాదానికి గురైన వ్యక్తిని సీపీఆర్ ద్వారా ప్రాణాలు రక్షించే విధానాన్ని డాక్టర్ తాళ్లూరి సురేష్ పర్యవేక్షణలో కార్మికుడు అనిల్ అద్భుతంగా ప్రదర్శించాడు.రక్షణ పక్షోత్సవాల సందర్భంగా పీకే ఓసి యాజమాన్యం నిర్వహించిన వృత్తి నైపుణ్య పోటీల్లో విజయం సాధించిన కార్మికులకు, నాటిక కళాకారులకు, గాయకులకు, ఆర్కెస్ట్రా సభ్యులకు వేదికపైనే బహుమతులు అందజేశారు. అనంతరం అందరూ కలిసి సామూహిక రక్షణ ప్రతిజ్ఞ చేశారు.అలాగే గని ప్రాంగణంలో రక్షణ జెండా ఎగురవేసి.. కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి యం. శ్రీరమేష్, గుర్తింపు సంఘం ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరి వై. రాంగోపాల్, ప్రాతినిధ్య సంఘం ఐఎన్ టియూసి వైస్ ప్రెసిడెంట్ వత్సవాయి కృష్ణంరాజు, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు వి. మదన్ నాయక్, ఏరియా ఎస్వో టూ జీఎం బి. శ్రీనివాసాచారి , ఏరియా సేఫ్టీ ఆఫీసర్ డి. వెంకట రామారావు , ఏజీఎం సివిల్ రాంబాబు , ఇన్ఛార్జ్ ఏరియా ఇంజనీర్ జె. వీరభద్రుడు, ఇన్స్పెక్షన్ కమిటీ బృందం సభ్యులు కె. వెంకటేశ్వ రెడ్డి, ఎస్. ప్రవీణ్ కుమార్,ఎస్. నర్సింగ రావు ,ఎ. భాస్కర్ రావు, డా. టి. సురేష్, యం. సాంబయ్య, పి.వి. సత్య కిరణ్ ,యం. వెంకట రత్నం, ప్రాజెక్ట్ మేనేజర్ సౌరభ్ సుమన్, సేఫ్టీ అధికారి యం. లింగ బాబు, సంక్షేమ అధికారి వంశీ కృష్ణ,పిట్ సేఫ్టీ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు, కార్మికులు, సూపర్వైజర్లు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# రంగాపురంలో బిఆర్ఎస్ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ వనమా రాఘవ ప్రచారం



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**– బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకై మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు పాల్వంచ మండలంలో విస్తృత పర్యటన చేయడం జరిగింది.దినిలో భాగంగా మల్లారం ,ఉల్వనూరు, లక్ష్మీదేవి పల్లి,మొండికట్ట యానం బైలు కోడిపుంజుల వాగు, కారెగట్టు తదితర గ్రామపంచాయతీలలో వనమా పర్యటన విజయవంతమైంది. వనమాకి బిఆర్ఎస్ పార్టీ అభిమానులు బ్రహ్మరథం పట్టారు.అభివృద్ధిలో కెసిఆర్కి ఎవరూ సాటి రారని వనమా అన్నారు.గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యమైందని,మారుమూల ప్రాంతాల్లోని గిరిజనులకు వేల ఎకరాలకు పోడు భూముల పట్టాలు పంపిణీ చేశామన్నారు. నాలుగు సార్లు శాసనసభ్యునిగా ఎన్నికై కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని అన్నారు. నేను కూడా సర్పంచి స్థాయి నుండే రాజకీయాల్లోకి వచ్చి 16 సంవత్సరాలు సర్పంచుగా 4 సార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా ఎదిగానని వనమా అన్నారు ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అప్పుడు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిందన్నారు. రైతుబంధు, కళ్యాణ లక్ష్మి తులం బంగారం, ప్రతి మహిళకు రూ 2500లు వంటి పథకాలు ఎక్కడికి పోయాయని వనమా ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో ఎస్సీ ఎస్టీ బీసీలకు పూర్తిగా అన్యాయం జరిగిందన్నారు.మల్లారం టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పాయం నాగమణి, లక్ష్మీదేవి పల్లి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జ్యోతి, ఉల్వనూరు సర్పంచ్ అభ్యర్థి వసంతరావు, మొండి కట్ట బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఓర్సుల సంధ్య, కారెగట్టు సర్పంచ్ అభ్యర్థి వెంకటేశ్వర్లు, యానంబైల్ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పూల దేవి, కోడిపుంజుల వాగు బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అజ్మీర మహేశ్వరుని గెలిపించాలని వనమా ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కిలారు నాగేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ పాల్వంచ మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రమణమూర్తి నాయుడు, కోపరేటివ్ బ్యాంకు ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్, బిఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు బట్టు మంజుల, బిఆర్ఎస్ జిల్లా మహిళా నాయకురాలు సింధు తపస్వి, తెలంగాణ సురేష్, వెంకటనారాయణ, శ్రీశైలం, ఉలవనూరు నరేష్, ఎంపీటీసీ రాములు, బిఆర్ఎస్ నాయకులు వాసు, మల్ల గౌతం, తదితరులు పాల్గొన్నారు.

# విజయోత్సవ ర్యాలీలు నిషేధం

### నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

### తహశీల్దార్ అద్దంకి నరేశ్



**మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)**– స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఈ నెల డిసెంబర్ 17 వరకు అమల్లో కొనసాగుతుందని మణుగూరు తహశీల్దార్ అద్దంకి నరేశ్ తెలిపారు.మణుగూరు మండలం పరిధిలోని 14 గ్రామపంచాయతీలలో ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు తీయడం, క్రాకర్స్ కాల్చడం, డీజే సౌండ్స్ వినిపించడం వంటి కార్యకలాపాలు పూర్తిగా నిషేధించబడ్డాయని..ఈ తరహా కార్యక్రమాలు మోడల్ కోడ్ ఉల్లంఘన కింద పరిగణించబడతాయని, ఎవ్వరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు, అభ్యర్థులు మరియు కార్యకర్తలు ఎమ్సీసీ నియమాలను గౌరవించి శాంతి భద్రతలు కాపాడాలని తహశీల్దార్ కోరారు.

# రక్తదానం చేయండి.. ప్రాణదాతలుగా నిలవండి

### బీటీపీయస్ సిఈఐబి. బిచ్చన్న

**మణుగూరుఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)** – ప్రతి ఒక్కరూ రక్తదానం చేస్తూ ప్రాణదాతలుగా నిలవాలని బీటీపీయస్ చీఫ్ ఇంజనీర్ బి. బిచ్చన్న కోరారు.మణుగూరు పినపాక,మండలాల పరిధిలోని బీటీపీఎస్ లో బుధవారం కింగ్డమ్ కల్చర్ మినిస్ట్రీ, హెల్పింగ్ హాండ్స్ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీ ఈ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.అనంతరం రక్తదాన శిబిర నిర్వాహకురాలు కోల్ ప్లాంట్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ అంజుమనార్ ఇస్తార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ప్రసంగించారు.రక్తదానం చేయడం వల్ల బలహీనమవుతామని అనడం అపోహ మాత్రమేనని..పైగా శరీరంలో కొత్తగా రక్తం ఉత్పత్తి అయి మరింత శక్తి వస్తుందని పేర్కొన్నారు. బిటిపిఎస్ పరిసర గ్రామాల సంక్షేమం గురించి మాట్లాడుతూ ఉద్యోగులతో హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఏర్పాటు చేసి పలు వితరణ కార్యక్రమాలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిటిపిఎస్ ఉద్యోగులు ఎస్పిఎఫ్ సిబ్బంది పాల్గొని 114 యూనిట్ల రక్తాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి గోపాలకృష్ణ, సూపరిటెండెంట్ ఇంజనీర్లు సూర్యనారాయణ,రమేష్ బాబు, డివిజనల్ ఇంజనీర్లు మురళీకృష్ణ, ఆనంద ప్రసాద్, భీమ్య, వెంకటనాయుడు, శరత్ అసిస్టెంట్ మేనేజర్ (హెచ్ ఆర్) సుగుణాకర్ రావు, జేపీవో ఆరిఫ్ కార్మిక సంఘం నాయకులు వి. ప్రసాద్,ఎండీ. సాదిక్,ఆర్. రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతివారికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తా




ప్రధాన కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తా

ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న బిఆర్ఎస్ అభ్యర్థి బలరాం

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** మండలంలోని నంద తండా గ్రామపంచాయతీలో బిరెఎస్ పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంట్అభ్యర్థి బలరాం నాయక్ ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నాడు. గ్రామ ప్రజలు నీరాజనం పలుకుచున్నారు. గ్రామంలో ఉన్న ప్రతి సమస్యలపై మరియు ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, తప్పకుండా మీ, గ్రామ సమస్యలు ముందుంటానని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామ సమస్యలు నా సమస్యగా భావించి ప్రతి ఒక్కటి పరిష్కరిస్తానని తెలిపారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా 24 గంటలు మీ అందుబాటులో ఉండి వాటిని అమలు చేయుటకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో ప్రధాన కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయుటకు కృషి చేస్తానని తెలిపారు. ఈనెల 14వ తారీకు జరుగు పంచాయతీ ఎన్నికల్లో కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బలరాం నాయక్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాలోతి లక్ష్మి, ఉప సర్పంచ్ తులసి రామ్, శ్రీరామ్, మాలోత్ శ్రీనివాస్, శ్రీధర్, మంగమ్మ, బాబులాల్, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల బరిలో విద్యావంతురాలు పొడుగు భార్గవి

ఆడపిల్ల పుడితే రూ 5116 పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్

సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి

బిఆర్ఎస్ అభ్యర్థి పొడుగు భార్గవి



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) :** మండలంలోని కార్మిక ప్రాంత గ్రామపంచాయతీ 4ఇంక్లైన్ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో విద్యావంతురాలు పొడుగు భార్గవి దూసుకుపోతున్నారు. బీజేపీ పార్టీ బలపరిచిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పొడుగు భార్గవి ఇంటింటికి తిరిగి కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. భార్గవి తోపాటు బిజెపి బీఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు మహిళలు వృద్ధులు ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొనడం ప్రధానంగా వినూత్న రీతిలో భార్గవి ఎన్నికల హామీ పత్రం ద్వారా ఓట్లు అభ్యర్థిస్తున్నారు. విద్యావంతురాలైన భార్గవి ప్రచారానికి ఓటర్లు ఆకర్షితులవుతున్నారు.తాను సర్పంచిగా ఎన్నికైయితే తన సొంత ఖర్చులతో గ్రామపంచాయతీ పరిధిలో ఆడపిల్ల పెళ్లి జరిగితే రూ 5116లు, చీర కానుకగా ఇస్తానని, గ్రామ పంచాయతీ పరిధిలోని ఎవరి కుటుంబంలోనేనా ఆడపిల్ల పుడితే రూ 5116లు పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ చేస్తానని, ఆడపిల్లలు ఆడవారి భద్రతే లక్ష్యంగా గ్రామపంచాయతీ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని, గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి కుటుంబానికి దశలవారిగా రెండు లక్షల ఉచిత బీమా పథకం నిరుద్యోగులకు అందేలా చూస్తానని హామీ పత్రం ద్వారా అభ్యర్థిస్తున్నారు. విద్యావంతురాలు అయిన భార్గవి గ్రామంలోని మహిళలు ఆడపిల్లల శ్రేయస్సు కోసం ఆలోచన చేస్తుండడం విశేషం.గ్రామపంచాయతీ అభివృద్ధికి రోడ్లు డ్రైన్లు మినరల్ వాటర్ ప్లాంట్ గ్రంథాలయం ఏర్పాటు, స్ట్రీట్ లైట్స్ సక్రమంగా ఉండేలా చూస్తానని అరులైన వారికి పెన్షన్లు రేషన్ కార్డులు అందేలా కృషి చేస్తానని హామీలు ఇచ్చారు. కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా సాయి ఎక్సలెంట్ స్కూల్ 28వ వార్షికోత్సవం




**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) -** మండల కేంద్రంలోని సాయి ఎక్సలెంట్ స్కూల్లొ బుధవారం పాఠశాల 28వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆర్ అండ్ బి సూపర్నెండెంట్ గొల్లమందల రమేష్ ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయి ఎక్సెలెంట్ పాఠశాల గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు ప్రయివేట్ విద్యను అందించేందుకు కృషి చేస్తుందన్నారు.ఆర్థిక సంపాదన కొరకు కార్పొరేట్ పాఠశాలను నెలకొల్పుతున్న ఈ రోజుల్లో పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న యాజమాన్యాన్ని రమేష్ బాబు అభినందించారు.గత విద్యా సంవత్సరంలో సాయి ఎక్సలెంట్ పాఠశాలలో 10 నవోదయ సీట్లు, 70 గురుకుల పాఠశాలల్లో సీట్లు సాధించడం సంతోషకరమన్నారు. సాయి ఎక్సలెంట్ పాఠశాల విద్యార్థులు భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి పాఠశాలకు, వారి తల్లిదండ్రులకు గొప్ప పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరారు.ప్రిన్సిపల్ శారదా దేవి మాట్లాడుతూ పల్లెలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే సదుద్దేశంతో 2026 -27 విద్యా సంవత్సరంలో అధునాతన సాంకేతిక విద్యనందించేందుకు డిజిటల్ క్లాసులను కార్పొరేట్ లీడ్ అనే సంస్థతో ఒప్పందం చేసుకొని నాణ్యమైన విద్యను అందించేం దుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.అనంతరం పాఠశాల విద్యార్థులు ఆట పాటలతొ అలరించారు.ఈ కార్యక్రమానికి ప్రైవేట్ పాఠశాలల కొత్తగూడెం జిల్లా ప్రెసిడెంట్ బండి లక్ష్మణ్,ఖమ్మం భవిష్య కళాశాల కరస్పాండెంట్ రామ్ రెడ్డి,డైరెక్టర్ బండి శ్రీలత, ప్రిన్సిపాల్ లత,లీడ్ మోటివేషన్ స్పీకర్ కిషోర్,సాయి ఎక్సలెంట్ పాఠశాల డైరెక్టర్లు హుస్సేన్, శివకుమారి,కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్( కె పి),ఉపాధ్యాయులు అనిత, అశోక్,నభీన, దుర్గభవాని, సత్యవతి, రమేష్, విజయ, ఉదయభాను, పావని,సరిత, కళ్యాణి, ప్రశాంతి, భార్గవి, పద్మ, నందిని, అరుణ, స్వాతి, త్రివేణి, నవ్య, శిరీష, రిచిత, గంగయ్య, అరుణ, ప్రవళిక, రమాదేవి, శాంతమ్మ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాం

సిపిఐ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వజ్జ పగడయ్య



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** అనంతోగు గ్రామపంచాయతీ ఎన్నికల్లో తమకు అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని సిపిఐ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వజ్జ పగడయ్య ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు.బ్యాట్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం పోటీ పడుతూ అహర్నిశలు కృషి చేస్తానని అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాను అని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా తాను సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలు పట్ల చిత్త శుద్ధితో పనిచేసే గ్రామ మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి పగడయ్య తెలిపారు. తమకు ఓటు వేసి తనను సర్పంచ్ గా గెలిపించాలని గ్రామంలో నీతి నిజాయితీ నిబద్ధతతో పనిచేసే ఎటువంటి అవినీతికి లంచగొండి తనానికి దోపిడికి అవకాశం లేకుండా సంపూర్ణ అభివృద్ధి జరిగే విధంగా ముందుకు సాగుతామని కోరారు. ప్రజాసేవలో పనిచేస్తున్నటువంటి తన కుటుంబం గ్రామానికి సంపూర్ణ వైద్య సేవలు అందించే విధంగా ముందుకు సాగుతానని చెప్పారు. ప్రజలకు ఎక్కువ సమయాన్ని కేటాయించే గ్రామ అభివృద్ధి అంటే ఏమిటో చేతల్లో చూపిస్తానని తనకు ఒక్క అవకాశం ఇచ్చి ప్రజలు ఆదరించాలని వారు విజ్ఞప్తి చేశారు.సిపిఐ గ్రామ సర్పంచ్ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ గ్రామాలలో ముమ్మరంగా ప్రచారంలోకి దూసుకు వెళ్ళనున్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న సిపిఐ సర్పంచ్ అభ్యర్థి వెంకటలక్ష్మి

గెలుపే దిశగా కమ్యూనిస్టు పార్టీ



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** గ్రామానికి అభివృద్ధి చేసేందుకై... సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచానని నన్ను మీ అక్కగా గిరిజన ఆడబిడ్డగా భావించి ఈ ఒక్కసారి అవకాశం ఇచ్చి తనను గెలిపించాలని మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ సిపిఐ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కొమరం వెంకటలక్ష్మి ఇంటింటి ప్రచారంలో భాగంగా ఓటర్లను కోరింది. ఒక్క అవకాశం ఇస్తే నిస్వార్థంగా పంచాయతీ ప్రజలకు సేవలందిస్తానని పంచాయతీ అభివృద్ధి చేసి చూపిస్తానని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తన లక్ష్యమని అ తప్పనే తనను పంచాయతీ సర్పంచ్ గా పోటీ చేసేలా చేసిందన్నారు. అందులో భాగంగానే పేదవాడైన గ్రామం కోసం పేద ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నటువంటి వ్యక్తి ప్రజలందరికీ సుపరిచితమైనటువంటి మాజీ ఎంపిటిసి కొమరం హనుమంతరావు శ్రీమతి వెంకటలక్ష్మి ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పంచాయతీ ప్రజలకు ఏ కష్టం వచ్చిన వెన్నుదన్నుగా కమ్యూనిస్టు పార్టీ తరపున ఉంటానని పంచాయతీలోనే ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తానని అన్నారు. రాజకీయాలకతీతంగా పేద ప్రజలకు సేవలందిస్తానని కోరారు.

# జ్యూడిషల్ కోర్ట్ ప్రాంగణంలో మానవ హక్కుల దినోత్సవం



**భద్రాచలం ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్ ) -** భద్రాచలం జ్యూడిషల్ కోర్టు ప్రాంగనంలో బుధవారం మానవ హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా న్యాయమూర్తి శివ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి వి శివ నాయక్ మాట్లాడుతూ సమాజం లో అందరికీ గౌరవం, స్వేచ్ఛ, న్యాయం' అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నారన్నారు.జాతి, కులం,లింగం లేదా మరే ఇతర హొదాతో సంబంధం లేకుండా మానవలందరకి స్వేచ్చా, సమానత్వం,భావ ప్రకటన లాంటి మౌలిక హక్కులు ఉంటాయి.పరిస్థితులతో సంబంధం లేకుండా ప్రతీ వ్యక్తి సమాజంలో ఒక సభ్యుడిగా అనుభవించే కనీస హక్కులనే మానవ హక్కులు అంటరాన్నారు.అనంతరం అడిషన్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ దుర్గా భవాని, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం మాట్లాడుతూ ప్రజలందరకి తమహక్కు పై అవగాహన కల్పించే లక్ష్యం తో ఏటా డిసెంబర్ 10న మానవ హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నారని అన్నారు.హక్కుల పరిరక్షణ కు తీసుకోవలసిన చర్యలు గురించి తెలుసుకోవడం, వాటి రక్షణ కోసం పోరాడుతున్న వ్యక్తులు, సంస్థలను గౌరవించడం కోసమే ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమం లో హై కోర్టు న్యాయవాది దేవల్ల రాఘవులు,భద్రాచలం బార్ అసోసియేషన్ నుండి పి శ్రీనివాసచారీ, సి హెచ్ నాగ అంబేద్కర్, అవులూరు సత్యనారాయణ, బండారు రమేష్, లలిత, సంధ్య, కోర్టు సిబ్బంది, కోర్టు పీసీ లు పాల్గొన్నారు.

# బాణాపురంలో గర్జించిన కాంగ్రెస్ ప్రచారం

## -సర్పంచ్ అభ్యర్థి తేజవత్ సంధ్యకు భారీ ప్రజాదరణ





**ముదిగొండ, సూర్య మేజర్ మేజర్ న్యూస్:-**
ముదిగొండ మండలం బాణాపురం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి తేజవత్ సంధ్య తరఫున కాంగ్రెస్ పార్టీ ప్రచారం బుధవారం జోరుగా సాగింది. ఈ ప్రచార కార్యక్రమానికి తెలంగాణ డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, సతీమణి మల్లు నందిని, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ప్రత్యేక అతిథులుగా హాజరై గ్రామాన్ని సందర్శించారు.గ్రామస్తుల నుండి ఉత్సాహవంతమైన స్వాగతం ప్రచార కార్యక్రమం సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై నాయకులను ఆహ్వానించారు. గ్రామ ప్రజలను పలకరిస్తూ మల్లు నందిని మాట్లాడుతూ,“గత కొన్నేళ్లలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేరువై వారి అసలు సమస్యలను అర్థం చేసుకుని పరిష్కారం చూపుతున్న ఏకైక పార్టీ. బాణాపురం అభివృద్ధి కోసం తేజవత్ సంధ్యకి మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నాను” అని తెలిపారు..ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ,గ్రామాభివృద్ధి మా ధ్యేయం గ్రామంలో ప్రాథమిక వసతుల మెరుగుదల, సంక్షేమ పథకాల విస్తరణ, రైతులకు సహాయం వంటి అంశాలను ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం కట్టుబడి పనిచేస్తుందని గుర్తు చేశారు.సర్పంచ్ అభ్యర్థి తేజవత్ సంధ్య మాట్లాడుతూ ,“గ్రామాభివృద్ధి కోసం నేను కట్టుబడి పనిచేస్తాను. మన కత్తెర గుర్తుకు ఓటు వేయాలని మీ అందరినీ వినయ పూర్వకంగా కోరుతున్నాను” అని సమావేశంలో ప్రజలకు అపీలిచేశారు .బాణాపురం గ్రామాన్ని అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకువెళ్తాను. పారదర్శక పాలన, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండే సేవలు నా ముఖ్య లక్ష్యాలు” అని పేర్కొన్నారు. అధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామస్థులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువత, మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంధ్యకు తమ మద్దతు ప్రకటించారు.

# మంచి కంటి ఫంక్షన్ హాల్ నందు ఘనంగా ప్రారంభమయిన ఖమ్మం బాలోత్సవం.. 2025







**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్ డిసెంబర్ 10:**
స్థానికజిఖమ్మం మంచి కంటి ఫంక్షన్ హాల్ నందు బుధవారం ఉదయం 10 గంటలకు నుండి శుక్రవారం అనగా 12 /12/2025 సాయంత్రం 6 గంటల వరకు మూడు రోజులపాటు ఖమ్మం నగర బాలోత్సవంను చాలా ఘనంగా ప్రారంభించటం జరిగింది. ముందుగా జాతీయ జెండా మరియు బాలోత్సవం జెండాను బోడేపూడి విజ్ఞాన కేంద్రం జనరల్ మేనేజర్ మరియు బాలోత్సవం కన్వీనర్ వై శ్రీనివాసరావు, తుమ్మల వెంకట్రావు ఆవిష్కరించారు. అనంతర ప్రారంభం సందర్భంగా రిబ్బన్ కటింగ్ బాలోత్సవం నిర్వాహకురాలు శ్రీమతి కానూరి హిమబిందు చేసారు.. బోడేపూడి విజ్ఞాన కేంద్రం, టి పి ఎస్ కె, ఆల్ పెన్షనర్స్, జె వి వి మరియు ఎస్ ఎఫ్ ఐ పూర్వ విద్యార్థుల వేదిక ఆధ్వర్యంలో ఖమ్మం నగర బాలోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.. నగర నలుమూలల నుండి వివిధ విద్యా సంస్థల బాల-బాలికలు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభలో బాలోత్సవం కన్వీనర్ వై శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి నుండి మూడు రోజుల పాటు జరుగుతున్న ఈ కార్యక్రమంకు విశేష ఆదరణ లభించిందని, ఈ కార్యక్రమం నుంచి జయప్రదం చేయడానికి బాలోత్సవం నిర్వాహక బృందం చాల కృషి చేసారని అదే విధంగా వివిధ ప్రభుత్వ మరియు ప్రయివేటు విద్యా సంస్థలు తమ తమ స్టూడెంట్స్ ని పంపించి జరగబోయే అన్ని కార్యక్రమాలలో భాగస్వామ్యం చేసినందుకు అభినందనలు తెలియచేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో బాలోత్సవం కమిటీ మెంబర్స్ కె హిమబిందు, సామినేని నాగేశ్వరరావు, జనార్ధన్ స్వామి, వాసిరెడ్డి వీరభద్రం,ఎస్ కె అఫ్జల్,ఎన్ గోవిందరావు,వై మధు సూదన్ రావు,ఎమ్ సుబ్బారావు,ఎస్ కె జానీ,వివి లక్ష్మీ నారాయణ, వై రవికుమార్, జి శ్రీదేవి, మెహన్, కళ్యాణం నాగేశ్వరరావు, సీత, విజయలక్ష్మి, ప్రమీల, మల్లిక, రామారావు, పారుపల్లి అరుణ, విప్లవ్, బండారు రమేష్ ,తాతా రాఘవయ్య,భాస్కర్ రావు,రామ శేఖరం,పుచ్చకాయల వెంకటేశ్వరరావు, కె రాములమ్మ, లిమచ్చా సూర్యం తదితరులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమాలకు న్యాయ నిర్ణేతలుగా ఆయా సబ్జెక్ట్స్ కు సంబంధించిన నిపుణులు వ్యవహారించారు.






# అన్నం సేవ ఫౌండేషన్‌లో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న

## జిల్లా సంక్షేమాధికారిణి శ్రీమతి వేల్పుల విజేత





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
జిల్లా సంక్షేమాధికారిణి శ్రీమతి వేల్పుల విజేత పుట్టినరోజు సందర్భంగా అన్నం సేవ ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు . మతి స్థిమితం లేని అనాధల మధ్య తన బర్త్డే వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు . అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు . భవిష్యత్తు లో ఏదైనా అవసరం ఉన్నప్పుడు తప్పనిసరిగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో రాజ్యాతండ మాజీ సర్పంచ్ మూడ్ సురేష్ , సేవాసమితి సమితి ఫౌండర్ శ్రీ అన్నం శ్రీనివాసరావు పాల్గొన్నారు .

# ఓటింగ్ కోసం 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా చూపవచ్చు..

## – జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఈ నెల 11, 14, 17 తేదీలలో మూడు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేటపుడు ఓటరు గుర్తింపు కార్డు లేని పక్షంలో ఇతర 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని తమ వెంట తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. 1) ఆధార్ కార్డు , 2) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు, 3) ఫోటోతో కూడిన పోస్ట్ ఆఫీస్/ బ్యాంక్ పాస్ బుక్, 4) కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, 5) డ్రైవింగ్ లైసెన్స్, 6) పాన్ కార్డ్, 7) ఫోటోతో కూడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల ధృవీకరణ పత్రాలు, 8) ఇండియన్ పాస్పోర్ట్, 9) ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, 10) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డు, 11) ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు, 12) దివ్యాంగుల గుర్తింపు కార్డు, 13) పట్టాదార్ పాస్ పుస్తకం, 14) రేషన్ కార్డు, 15) ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్ పత్రం, 16) ఫ్రీడం ఫైటర్ ఐ.డీ కార్డ్, 17) ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్.పీ.ఆర్. స్మార్ట్ కార్డు, 18) ఏంపీ లకు జారీ చేయబడిన గుర్తింపు కార్డు పై వాటిలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని కలెక్టర్ అన్నారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలి

-సమస్యాత్మక వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి

- ఎస్పీ రోహిత్ రాజు

భద్రాది కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)-

సమస్యాత్మక వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఎస్పీ రోహిత్ రాజు ఆదేశించారు. బుధవారం కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసు అధికారులతో పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక వ్యక్తులను గుర్తించి వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సబ్ డివిజన్లోని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పంచాయతీల వారీగా ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు విధులను నిర్వర్తించే అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల నియమాలని కచ్చితంగా పాటించాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటర్లను ప్రోలోబ పెట్టే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై ఎన్నికల నియమావళి ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, 2టౌన్ సీఐ ప్రతాప్, జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు రమణా రెడ్డి, రవి, రమాదేవి, జయసింహారెడ్డి, శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




# జగన్ వర్సెస్ చంద్రబాబు

-రసవత్తరంగా గుండ్లరేవు గ్రామపంచాయతీ ఎన్నికలు

-సర్పంచ్ పోటీలో అధికార పార్టీ నుంచే ఇద్దరు అభ్యర్థులు

-గుండ్లరేవు గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఎన్నికల వేడి

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-




మండలంలోని గుండ్లరేవు గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సర్పంచ్ స్థానానికి అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి ఇద్దరు అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ ముఖ్యమంత్రి జగన్ పేర్లను పోలిన అభ్యర్థులు భూక్యా చంద్రబాబు,బానోతు జగన్(జగన్నాథం)అనే వ్యక్తులు గుండ్లరేవు పంచాయితీ ఎన్నికల్లో సర్పంచ్ స్థానానికి పోటీపడుతున్నారు.అధికార కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకుల మద్దతు ఇద్దరికీ ఉంది. గుండ్లరేవు గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు జగన్ తమదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తు న్నారు.ఇద్దరి నాయకుల అనుచరులు తమ గ్రామ సోషల్ మీడియా వేదికగా మాటల యుద్ధం వాడివేడిగా జరుగుతోంది.తమ నాయకుడు గెలుస్తాడంటే...తమ నాయకుడె గెలుస్తాడని... ప్రచారం తారాస్థాయికి తీసుకు వెళుతున్నారు.మండల పరిధిలో జరిగే ఎన్నికలకంటే గుండ్లరేవు గ్రామ పంచాయితీ ఎన్నికలకు అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది .ఈ నెల 17న జరిగే ఎన్నికలో జగన్,చంద్రబాబు ల భవితవ్యం తేలనుంది.

# వినాయకపురం ఎన్నికల్లో ఉత్సాహం

-గ్రామాభివృద్ధి లక్ష్యం..ప్రజల మద్దతే తన బలం

-గౌన్ గుర్తుతో బరిలో యువ అభ్యర్థి గణేష్

అశ్వారావుపేట ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-



మండల పరిధిలోని వినాయకపురం గ్రామ పంచాయతీలో ఈసారి ఎన్నికలు ఉత్కంఠంగా మారాయి. రాజకీయ పార్టీల ప్రభావానికి అతీతంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలనే సంకల్పంతో స్వతంత్ర అభ్యర్థిగా గౌన్ గుర్తుతో గణేష్ బరిలోకి దిగారు.గ్రామ సమస్యలు తెలిసిన, అందరికీ చేరువగా ఉండే వ్యక్తిగా గణేష్ ప్రజల్లో మంచి గుర్తింపు సంపాదించారు. "గ్రామం ముందుకు సాగాలంటే పార్టీ కంటే ప్రజల మద్దతే ముఖ్యమని" ఆయన చెబుతున్నారు. ప్రజల ఆకాంక్షలకు ప్రతినిధి కావడమే తన లక్ష్యమని గణేష్ వెల్లడించారు.గణేష్ చెప్పిన అభివృద్ధి ప్రణాళికల్లో ముఖ్యంగా ు పంచాయతీ నిధుల పారదర్శక వినియోగంతాగునీరు మరియు వెలుగు సమస్యల పరిష్కారంరహదారి మరమ్మ తులు, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతంపేదలకు ప్రభుత్వ పథకాలు సులభంగా అందేలా చేయడంయువతకు ఉపాధి అవకాశాలు, మహిళా సంఘాల బలోపేతంవృద్ధులకు ప్రత్యేక సాయంఅభ్యర్థి గణేష్ మాట్లాడుతూ, "గౌన్ గుర్తు మన గ్రామ జీవనశైలిలోని సాధారణత, కష్టపడే మనస్తత్వం, నిజాయితీకి ప్రతీక. ప్రజలకు అందు బాటులో ఉండే నాయకత్వం కోసం నేనే బరిలోకి దిగాను" అని చెప్పారు.ప్రజలలో మార్పు కోసం, అభివృద్ధి దిశగా గ్రామాన్ని నడిపించే నాయకుడు కావాలని, గౌన్ గుర్తునకు గెలుపు సాధించాలనే ఉత్సాహం గ్రామంలో కనిపిస్తోంది.

# అభివృద్ధికై కాంగ్రెస్ బలపరుస్తున్న అభ్యర్థిని గెలిపించండి

-న్యాయవాది మారపాక రమేష్ కుమార్



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-

చుంచుపల్లి బాబు క్యాంప్ గ్రామాలు అభివృద్ధి చెందా లంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్నా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రముఖ న్యాయవాది కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర సభ్యులు మారపాక రమేష్ కుమార్ అన్నారు.బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి బాబుక్యాంపు ఎనిమిదవ వార్డు నుంచి కాంగ్రెస్ బలపరుస్తున్న అభ్యర్థి ముక్కెర శ్రీనివాస్ గెలుపు కొరకు వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ బాబుక్యాంపు తొ పాటు ప్రతీ గ్రామపంచాయతీలో అభివృద్ధిని వేగవంతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలన్నారు.8వ వార్డ్ నుంచి ముక్కెర శ్రీనివాస్గా అలియాస్ ల్ల శ్రీనివాస్ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో కృషి చేస్తున్నారని గ్రామాభివృద్ధిపై కట్టుబాటు,గ్రామ ప్రజలకు మరింత సేవ చేసేందుకు సీరియల్ నంబర్ 2 గ్యాస్ స్టవ్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అభ్యర్థి గొల్ల శ్రీను,శివ జ్యోతి,ప్రకాష్,బాబ్జీ,జెల్లీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉద్యమ వీరుడు పండగ సాయన్న ముదిరాజ్ వర్ధంతి

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్



ఈరోజు ఖమ్మం జిల్లా కేంద్రంలో అమరవీరుల స్థూపం దగ్గర బి సి ఎఫ్ తెలంగాణరాష్ట్ర ప్రధాన కార్యదర్శి ములకలపల్లి సంగమేశ్వరావు ఆధ్వర్యంలో బహుజన ఉద్యమ వీరుడు పండగ సాయన్న ముదిరాజ్ వర్ధంతిని ఘనంగా జరుపుకోవడం జరిగినది వీరు మాట్లాడుతూఉద్యమ వీరుడు పండగ సాయన్న ముదిరాజ్ విగ్రహాన్ని ట్యాంక్ బండపై ప్రతిష్టించాలని పాలామూర్ జిల్లా లోని సాయన్న జాతర జరుగు ప్రదేశాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి ప్రభుత్వమే వర్ధంతి ,జయంతి వేడుకలను అధికారికంగా చేపట్టాలి పాలమూర్ జిల్లాకి పండగ సాయన్న పేరు పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు ఆ మహనీయుడి చరిత్రను పాఠ్యాంశం గాచేర్చాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో బి సి ఎఫ్ జిల్లా కన్వీనర్ నర్ల శేషయ్య ముదిరాజ్, మహిళా నాయకురాలు ఉద్యమకారిణి పోతురాజు రమాదేవి ముఖ్య అతిథులుగా కాశ బోయిన అనంత రాములు, పిట్టల నాగేశ్వరావు, డాక్టర్ శీలం పాపారావు, ముదిరాజ్ అధ్యక్షులు కొప్పెర జానకి రాములు ముదిరాజ్ అధ్యక్షులు రావుల హనుమంతరావు, మాట్లాడుతూ పండగ సాయన్న ఆశయ సాధనకు అదర కృషి చేయాలని బహుజన రాజ్యం స్థాపించాలని కోరారు ఈ కార్యక్రమంలో పెరుగు వెంకటరమణ, డాక్టర్ బాబు జాన్, పోడకంటి రాంబాబు, లింగన్న బోయిన లక్ష్మణ్,పి స్వర్ణ కుమార్, బచ్చల పద్మ చారి, దంతాల కేశవులు, యరుకల రమేష్, పడిశ బోయిన రమేష్, నరేందర్ అడ్వకేట్, డాక్టర్ చింతకాయల ఆంజనేయులు, గాయకులు పాగి వెంకన్న, పమ్మి రవి, అనంత గురవయ్య, బద్రి, ముదిరాజ్ యువ నాయకులు దంతాల నరసింహారావు, తిప్పట్ల నరసింహారావు, వెంగంపల్లి సురేష్, నాసబోయిన నరేష్, అశోక్ సింగ్, నాగేశ్వరరావు ,బీసీ సంఘాల నాయకులు తెలంగాణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కులు- మన బాధ్యత మన భవిష్యత్తు

**– భరోసా ఎస్ ఐ షాహిన**




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
డిసెంబర్ 10 ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో స్థానిక తనికెళ్లలో గల గ్రేస్ కళాశాల నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భరోసా ఇన్చార్జి ఎస్సై షాహినా హాజరై మాట్లాడుతూ, మానవ హక్కులు అంటే ప్రతి మనిషి కేవలం మనిషిగా పుట్టాడనే కారణంతో పొందే ప్రాథమిక హక్కులు అని,ఇవి జాతి, మతం, లింగం, భాష, దేశం, కులం, ఆర్థిక స్థితి ఏవైనా సరే, అందరికీ సమానంగా వర్తిస్తాయనారు.ఎవరి గౌరవం, స్వేచ్ఛ, జీవితం, భద్రతను కాపాడే హక్కులే మానవ హక్కులు అని,మానవ హక్కుల్లో ముఖ్యమైనవి జీవించే హక్కుస్వేచ్ఛగా ఆలోచించే, మాట్లాడే హక్కువిద్య పొందే హక్కుమత స్వేచ్ఛ, భావప్రకటన స్వేచ్ఛన్యాయం పొందే హక్కుఐక్యరాజ్య సమితి మానవ హక్కులుద్వితీయ ప్రపంచ యుద్ధం తర్వాత, ప్రపంచంలో జరిగిన అమానుష ఘటనలు మానవాళిని తీవ్రంగా కలిచివేశాయన్నారు.అదే సమయంలో, మానవ గౌరవాన్ని రక్షించడానికి అంతర్జాతీయ స్థాయిలో ఒక సాధారణ ప్రమాణం అవసరం అనిపించిందనీ,దీనితో, 1948 డిసెంబర్ 10న ఐక్యరాజ్యసమితి సార్వత్రిక మానవ హక్కుల ప్రకటన ను ఆమోదించింది అని తెలిపారు. భారత రాజ్యాంగం మానవ హక్కులుమన భారత రాజ్యాంగం కూడా మానవ హక్కులకు ఎంతో ప్రాధాన్యం ఇస్తుందనీ,ఇవి మనిషి వ్యక్తిత్వ వికాసానికి, స్వేచ్ఛగా జీవించడానికి, గౌరవంతో జీవించడానికి అవసరమైన కనీస హామీ అని అన్నారు.పేదవాడు, ధనవంతుడు, మైనారిటీ, మెజారిటీ %-% ఎవరికైనా మనుషులుగా ఉన్న విలువను గుర్తు చేసే శక్తి మానవ హక్కులది కానీ వాస్తవ జీవితంలో మనం చూస్తున్నది ఏమిటి? ఇంకా ఎన్నో చోట్ల పిల్లలతో బానిసలలాగా పని చేయించడంమహిళలపై హింస, వేధింపులుకులం, మతం, లింగం ఆధారంగా వివక్షబలహీన వర్గాల హక్కుల ఉల్లంఘనలుఇవన్నీ మానవ హక్కులు కాగితం పైకే పరిమితం కాకూడదనే నిజాన్ని గుర్తు చేస్తున్నాయి అని పేర్కొన్నారు. ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ మాట్లాడుతూ, మానవ హక్కుల పరిరక్షణలో యువత పాత్ర ఎంతో ముఖ్యమైనదని అన్నారు .మానవ హక్కుల సంస్కృతి మొదలవ్వాల్సింది ఇల్లు, పాఠశాల నుంచే. పాఠశాలలో గురువులు, విద్యార్థులు పరస్పరం గౌరవం, సమానత్వం, సహనంతో మెలగితేనే నిజమైన మానవ హక్కుల విలువలు పెరుగుతాయన్నారు. యువతగా మన బాధ్యతలు మన హక్కులతో పాటు మన బాధ్యతల్ని కూడా పాటించడంఎవరి హక్కులు ఉల్లంఘన అవుతున్నా, నిశ్శబ్దంగా కాకుండా, నిజం కోసం నిలబడటంకులం, మతం, భాష, లింగం తేడాల్ని పక్కన పెట్టి ప్రతి ఒక్కరినీ మనిషిగా గౌరవించడంపాఠశాలల్లో, కాలేజీల్లో మానవ హక్కులపై అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనడంమనం చేయగల చిన్న చిన్న చర్యలు అని




అన్నారు.ఎవరినీ అవమానించే పదాలు, చేష్టలు చేయకపోవడం బలహీనులపై జరిగే అన్యాయాన్ని కనీసం ప్రశ్నించడం సామాజిక మాధ్యమాల్లో ద్వేషపూరిత వ్యాఖ్యల్ని ప్రోత్సహించకపోవడం సమానత్వం, గౌరవం, దయను ప్రతిరోజూ ఆచరణలో పెట్టడం ఇలాంటి చిన్న ప్రయత్నాలే పెద్ద మార్పుకు మొదటి అడుగులు అని అలాంటి సమాజాన్ని మనమందరం కలిసి నిర్మిద్దామని స్ఫూర్తినింపారు.యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ బాధ్యులు భాస్కర్ మాట్లాడుతూ మానవ హక్కులు అంటే పుస్తకాలలో ఉన్న ఆర్టికల్స్ మాత్రమే కాదు, మన రోజువారీ జీవన విధానంగా మారాలి అని ప్రతి మనిషికి గౌరవం, భద్రత, స్వేచ్ఛ, అవకాశాలు కల్పించే సమాజం నిర్మించడమే మానవ హక్కుల అసలైన లక్ష్యం అని అన్నారు.మనం మన హక్కులను తెలుసుకొని, ఇతరుల హక్కులను గౌరవించి, న్యాయం కోసం గళం వినిపిస్తేనే ఆ లక్ష్యం చేరుకోగలమని,అందరం కలసి, "ప్రతి మనిషి గౌరవంగా, స్వేచ్ఛగా జీవించే ప్రపంచం" కోసం కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు. అనంతరం బాల్ వివాహ ముక్తి భారత్ ప్రచార కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు తో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారుఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్, పారా లీగల్ వాలంటీర్ మాధవి లత, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ బాధ్యులు భాస్కర్ , నషా ముక్త్ భారత్ కోఆర్డినేటర్ మానస, గ్రేస్ కళాశాల ఇంచార్జి ఏ .పుల్లారావు, ప్రిన్సిపాల్ బి కృష్ణయ్య విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లోకానికి నిజమైన వెలుగు క్రీస్తే

**-జీవితాలను మార్చే మార్గమే క్రైస్తవ మార్గం**
**-అంతర్జాతీయ సువార్తికులు డాక్టర్ జాన్ వెస్లీ**




**కల్లూరు, డిసెంబర్ 10 (సూర్య న్యూస్) :**
లోకానికి నిజమైన వెలుగు యేసుక్రీస్తేనని ఐక్య క్రిస్మస్ సంబరాలలో అంతర్జాతీయ సువార్తికులు డాక్టర్ జాన్ వెస్లీ అన్నారు. మంగళవారం రాత్రి పట్టణములో చంద్రుపట్ల రోడ్డు నందు లక్కినేని గ్రౌండ్ నందు ఇండిపెండెంట్ అసోసియేషన్ క్రిస్టియన్ కమిటీ మండల శాఖ ఆధ్వర్యంలో ఐక్య క్రిస్మస్ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఐక్య క్రిస్మస్ వేడుకలు రెవ తేళ్ల ఎబినేజర్ అధ్యక్షతన నిర్వహించగా ఈ క్రిస్మస్ సంబరాలకు వాక్య ఉపదేశకులుగా డాక్టర్ జాన్ వెస్లీ, విశిష్ట అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఎనోష్ కుమార్ హాజరయ్యారు. ఈ సంబరాలను ఉద్దేశించి డాక్టర్ జాన్ వెస్లీ మాట్లాడుతూ క్రిస్మస్ అంటే క్రీస్తు ప్రభువుని ఆరాధించుటని క్రిస్మస్ కు చారిత్రాత్మక ఆధారం ఉందని అన్నారు. క్రీస్తు ప్రభువు పశువుల పాకలో జన్మించిన సమయంలో పరలోకము నుండి దేవదూతల సమూహము భూమి మీదకు ఏతెంచి క్రీస్తు ప్రభువుని మహిమ పరిచిన సమయంనే మొట్టమొదట క్రిస్మస్ జరిగిందని తెలిపారు. క్రిస్మస్ అనేది సాంప్రదాయంగా చేసే పండుగ కాదని తెలిపారు. క్రీస్తు ప్రభువు నిజమైన లోకరక్షకుడని విశ్వసించి హృదయాలలో చేర్చుకున్న వారి జీవితంలో జరిగించిన ఆరాధనే క్రిస్మస్ అన్నారు. చీకటిలో ఉన్న వారిని వెలుగులోకి తీసుకువచ్చి వారి జీవితాలు మార్చే మార్గమే క్రైస్తవ మార్గము అన్నారు. ప్రతి ఒక్కరూ ఆ మార్గాన్ని అనుసరించాలని అప్పుడు వారి జీవితాల్లో వెలుగు నింపబడుతుందని అన్నారు. క్రిస్మస్ ప్రపంచవ్యాప్తంగా జరిగే పండుగని, చారిత్రాత్మకంగా చేసే పండుగని, ఇది ఆధ్యాత్మికమైన పండుగని, క్రిస్మస్ అంటే క్రీస్తు ప్రభువుని ఆరాధించే పండుగని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా చలిని సైతం లెక్కచేయకుండా దైవ వర్తమానాన్ని వినడానికి వివిధ గ్రామాల నుంచి వేలాదిగా తరలివచ్చిన వారందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

**ప్రేమతత్వముతో మార్పు సిద్ధిస్తుంది:**

ప్రతి ఒక్కరూ ప్రేమ తత్వముతో జీవించే జీవితాలలో ఖచ్చితమైన మార్పు సిద్ధిస్తుందని తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వ విజయబాబు అన్నారు. క్రిస్మస్ సంబరాల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎదుటివారిని ప్రేమించాలని ప్రేమిస్తే మోక్షం కలుగుతు ందని తెలిపారు. ఈనాడు సమాజంలో చిన్న పిల్లలను హింసించే పరిస్థితి సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా ప్రేమతో మనుషుల మనసులను గెలుచుకోవాలి అన్నారు. ప్రేమే మనుషుల జీవితాల్లో మార్పు తీసుకొస్తుందని తెలియజేశారు. మతాలు వేరైనా, గ్రంథాలు వేరైనా ప్రేమతో ప్రజలలో మార్పు తీసుకురావాలని యేసు క్రీస్తు ప్రభువు ప్రేమ సమాధానము,శాంతిని కలుగజేస్తుందని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఉన్న ప్రజలకు ఆయన ప్రేమ తోడుగా ఉండాలని ఆకాంక్షిస్తూ క్రిస్మస్ సంబరాలలో ప్రతి ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

**క్రీస్తు ప్రేమ దయను విడిచి పెట్టొద్దు:**

సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు క్రీస్తు ప్రేమను, దయను, శాంతి, సమాధానమును విడిచిపెట్టొద్దని అసోసియేషన్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఎనోష్ కుమార్ అన్నారు. ఐక్య క్రిస్మస్ సంబరాలలో సహకరించిన ప్రతి ఒక్కరికి ఎఐసిసి మండల కమిటీ, క్రైస్తవ సేవకులు, గ్రామ పెద్దలు, అధికారులకు, అనాధికారులకు, క్రైస్తవులకు, క్రైస్తవేతరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలో ప్రతి సంవత్సరం ఐక్య క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడానికి స్థలాన్ని ఇస్తున్న మాజీ జెడ్పిటిసి డాక్టర్ లక్కినేని రఘు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**క్రైస్తవులకు ఎల్లవేళలా అండగా ఉంటాం:**

క్రైస్తవ సమాజానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఎఐసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రదర్ బాలరాజు అన్నారు. 2025 సంవత్సరములో ఎఐసిసి ద్వారా జరిగిన కార్యక్రమాల నివేదికను చదివి నివేదించారు. ఏఐసిసి ద్వారా జరుగుతున్న నిరవధిక కార్యక్రమాల కోసం అందరూ ప్రార్థన సహాయం అందించాలని కోరారు. అన్ని విషయాల్లో ప్రోత్సాహం అందిస్తున్న ప్రియతమ నాయకులు రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రైస్తవ సమాజం నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమాన్ని సమాజానికి,ప్రజలకు, ప్రభుత్వానికి చేరవేసే విధంగా ప్రముఖ పాత్ర పోషిస్తున్న మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు కు అభినందనలు తెలిపారు. ఐక్య క్రిస్మస్ సంబరాలలో చిన్నారులతో ఆధ్యాత్మిక, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చూపరులకు వారి ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు రెవరెండ్ టీ నిర్మల్ కుమార్, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు జల్ది జైపాల్, ఐక్య క్రిస్మస్ నిర్వాహక కమిటీ సభ్యులు జాన్ పరంజ్యోతి, దయాకర్, సుందర్ రాజు, తిమోతి, రాజశేఖర్, జీవన్ కుమార్, మహేష్, థామస్, సమర్పన్ పాల్, దాసన్న, కెనడి రాజు, డాక్టర్ అచ్యుత రెడ్డి, జాక్ జిల్లా కమిటీ, సత్తుపల్లి, మధిర, వైరా నియోజకవర్గాల సేవకులు వేలాదిగా ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవిన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు రఘురామ రెడ్డి ఆశీస్సులతో సర్పంచ్ అభ్యర్థులుగా పోటీచేయుచున్న భూక్యా శ్రీదేవి దన్ బాద్ పంచాయతీ కత్తెర గుర్తు, 4 ఇంక్లైన్ అభ్యర్థి బానోత్ సోని బ్యాట్ గుర్తు 3ఇంక్లైన్ అభ్యర్థి ఈసం ప్రవళిక గుర్తు కత్తెర వీరి గెలుపు కేజీఎం ఏరియా ఐఎన్టీయు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ బుధవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణరాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంచేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఓటర్లకు వివరించడం జరిగినది. అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను ,వార్డ్ సభులను గెలిపించినట్లయితే రాష్ట్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో గ్రామ పంచాయితీ లు అభివృద్ధి చెందుతాయని గ్రామ పంచాయితీ ఓటర్లకు వివరించడం జరిగినది. ఈ ప్రచార కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వివిధ వార్డుల నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో నెంబర్ వన్ పంచాయతీగా నిలుపుతా...

### ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

### రామాంజనేయ కాలనీ పంచాయతీలో విస్తృత ప్రచారం...



చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్) : రామాంజనేయ కాలనీ గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ రాష్ట్రంలోని నెంబర్ వన్ స్థానంలో నిలబెడతానని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొర్ర అజయ్ కుమార్ అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కుర్ర అజయ్ కుమార్ గెలుపు కోసం మాజీ ఉపసర్పంచ్ పల్లెపు దుర్గేష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు



ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూ పట్టభద్రుడైన అజయ్ కుమార్ ను గెలిపించాలని పంచాయతీలో డ్రైనేజీ సమస్యలు లేకుండా ప్రతి వార్డులో సిసి రోడ్లు వేయించి తాగునీటి కొరత లేకుండా చూస్తామని అన్నారు గత బిఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు రామాంజనేయ కాలనీ సర్వతో ముఖాభివృద్ధికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు వీధిలైట్ల సమస్యలు తలెత్తకుండా చూస్తారని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారమే పరమావధిగ కొర్ర అజయ్ కుమార్ పనిచేస్తారని ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున ఏడు వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరినీ గెలిపించాలని పల్లెపు దుర్గేష్ కోరారు.

## రోజురోజుకి పెరుగుతున్న మునుగొండ అనసూర్య మద్దతు

### నామినేషన్ వేసిన నాటి నుండి పెరుగుతున్న ప్రజాబలం

### స్వచ్ఛందంగా ప్రచార కార్యక్రమం లో పాల్గొంటున్న ప్రజానీకం





అశ్వరావుపేట ఆర్సి,సూర్య (మేజర్ న్యూస్) -మండల పరిధిలోని పాత నారావారిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా మునుగొండ అనసూర్య నామినేషన్ దాఖలు చేశారు. ఇటీవలే అనసూర్య ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జిల్లా నాయకులు జూపల్లి రమేష్ బాబు పాల్గొని నారవారిగూడెం అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని నారావారి గూడెం గ్రామం పై అభివృద్ధి వరాల జల్లులు కురిపించారు నిన్న ప్రచారం ముగిసిన తరువాత మునుగొండ అనసూయకు ప్రజాబలం రెట్టింపు అయింది. పాత నారావారి గూడెం గ్రామంలో గడపగడపన మునుగొండ అనసూర్యకు నిరాజనం పడుతున్నారు. ఎమ్మెల్యే జారే తో పాటు జూపల్లి రమేష్ బాబు నీ వెంట మేమున్నామంటూ హామీ ఇవ్వడంతో ప్రజలు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారా అన్నట్లుగా ప్రజానీకం స్వచ్ఛందంగా కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఇదిలా ఉండగా మునుగొండ అనసూయ ఇందిరమ్మ చీరలో నామినేషన్ వేయడం నుంచి మండల వ్యాప్తంగా భారీ అంచనాలు ఏర్పాటు చేసుకున్నారు దీనికి తోడు ప్రతి వీధిలో సిసి రోడ్ ఏర్పాటు చేస్తాం అని ఎమ్మెల్యే జారే ఇచ్చిన హామీ స్థానిక నాయకులు అండదండలతో మునుగొండ అనసూయ దూసుకుపోతున్నారు ఆమెను గెలిపిస్తే స్థానిక నాయకులు చెప్పిన విధంగా గ్రామాన్ని తీర్చిదిద్దుతానని అభివృద్ధికి పట్టం కట్టాలని ప్రజలను వేడుకుంటున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలే ప్రజలకు శ్రీరామరక్ష

### రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

### కొత్వాల నాయకత్వంలో కాంగ్రెస్ లోకి చేరికలు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) - రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలే తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కొత్వాల పాల్వంచ మండలం పరిధిలోని పలు పంచాయతీల్లో నాగారం కాలనీ, దంతలబోరాఎస్సీ కాలనీ, నాగారం,తోగ్గూడెం లలో పర్యటించి ఎన్నికల ప్రచారం చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు,మహిళలకు ఉచిత రవాణా, 200 యూనిట్ల లోపు కరెంటు ఉచితం,సన్నబియ్యం,సబ్సిడీపై గ్యాస్ పంపిణీ,రైతుల రుణాల మాఫీ,ఎకరానికి రూ12వేలు రైతు భరోసా,సన్నధాన్యానికి క్వింటాకు రూ 500 బోనస్,తెల్ల రేషన్ కార్డుల పంపిణీ, ఆరోగ్యశ్రీ రూ 10 లక్షలకు పెంపు వంటి పథకాలను ప్రజలకు అందిస్తున్నది అన్నారు.సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

### నాగారం కాలనీలో కాంగ్రెస్ లోకి చేరికలు

నాగారం కాలనీలో పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు కొత్వాల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ వార్డ్ మెంబర్ బోడ మాలి,బోడ వీరన్న, బోడ దుర్గా,బోడ ప్రసాద్,గుగులోతు వీరన్న,తాపర్ల సమ్మయ్య, కాంగ్రెస్ లో చేరారు.ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలె జానకిరెడ్డి,జెడ్పీ మాజీ చైర్మన్ బరపటి వాసుదేవరావు,మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్,పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,ఎల్డిఎం కోఆర్డినేటర్ బద్దికిషోర్,పాల్వంచ టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,కాంగ్రెస్ నాయకులు భూక్య ప్రసాద్,చౌగాని పాపారావు,తెల్లం మల్లేష్,బానోతు మంచ,భూక్య మంగు,గుగులోతు శంకర్,భూక్య బద్రు,సమ్మయ్య, పోలెబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా వర్క్ షాప్‌లో వార్షిక రక్షణ పక్షోత్సవములు



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) - సింగరేణి సంస్థలో 56 వ అన్యువల్ సేఫ్టీ ఫోర్ట్ నైట్ -2025, కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో బుధవారం జరిగిన వార్షిక రక్షణ పక్షోత్సవముల కార్యక్రమానికి కన్వీనర్ అతిథులుగా ఎన్.దామోదర్ రావు, జీ.ఎం సెంట్రల్ వర్క్ షాప్, ఏరియా జనరల్ మేనేజర్ యాక్టింగ్, ఎం .వి.నరసింహారావు, సూర్యనారాయణ రాజు ఏజీఎం, (ఈ, ఎం), ఐఎన్టియుసి, వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె.గట్టయ్య, ఎం.వెంకటేశ్వరరావు ఏ. ఎస్. ఓ, 56వ వార్షిక రక్షణ పక్షోత్సవముల- 2025 సేఫ్టీ ఇన్స్పెక్షన్ టీం సభ్యులు ఈ.కృష్ణారెడ్డి, (ఈ ఏం) ఎస్.టిపిపి., జి.దామోదర్, ఎస్.ఈ.(ఈ,ఏం) సి.హెచ్.పి.,ఇల్లందు, డాక్టర్ కే.విజయ్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్,కొత్తగూడెం ఏరియా, కే.సుధాకర్, ఎం.ఎన్.జి., జి.నాగసాయి సందీప్, డబ్ల్యూ.ఎం.ఐ, (మెకానిక్), వీరితో పాటు వర్క్ షాప్ హెచ్.ఓ.డి, జె.క్రిస్టఫర్ డీజీఎం, బోడా శంకర్, డిప్యూటీ ఎస్.ఈ, టీ.అనిల్, ఏ.ఉపేందర్ బాబు, భరత్ చంద్ర సేఫ్టీ ఆఫీసర్, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి ఎండి.సత్తార్ పాష, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి ఎం.మధుకృష్ణలు వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, సేఫ్టీ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు, వర్క్ షాప్ లో ఉన్న ఎలక్ట్రికల్ ఇండోర్, అవుట్ డోర్, ఫ్యాబ్రికేషన్ పంపు సెక్షన్, మిషన్ సెక్షన్ అన్ని సెక్షన్ల ఉద్యోగులను సేఫ్టీ కి సంబంధించి తీసుకుంటున్న ప్రికాషన్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి నుండి వచ్చేటప్పుడు హెల్మెట్ ధరించాలని, వర్క్ ప్రారంభించే ముందు పి.పి.ఈ. కిట్లు, ధరించి డిస్ట్రిబ్యూషన్ పాయింట్ లో ప్రమాద నివారణ ప్రతిజ్ఞ ప్రతిరోజు చేయాలని, ఎస్.ఓ.పి, ఎస్.ఎం.పీ, ప్రతిరోజు ఆచరణలో ఉంచుకోవాలని తెలియజేశారు. అనంతరం పరికరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పిన వారికి స్పాట్ గిఫ్ట్లుఇవ్వటం జరిగింది, అలాగే కాలనీలో క్వార్టర్స్ నందు అవగాహన కలిగిన బెస్ట్ హౌస్ ఎంపిక చేసిన సి-2 హౌస్ వారికి టి-2 హౌస్ వారికి గిఫ్ట్స్ ఇవ్వటం జరిగింది, టెక్నీషియన్లకు, సూపర్వైజర్స్ ఇన్చార్జిలకు వారు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఏరియా వర్క్ షాప్ హెచ్.ఓ.డి క్రిస్టఫర్, వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, వర్క్ షాప్ ఉద్యోగులందరు ఎన్.దామోదర్ రావును శాలువా, పూల బోకేతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అధికారులు, ఫోర్ మెన్లు, ఉద్యోగులందరూ సహకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ ఇన్చార్జి వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, డి.భానుచందర్, రోషన్, సేఫ్టీ కమిటీ మెంబర్స్ ఎస్కె.యాకుబుద్దీన్, సలిగంటి తిరుపతి, బాబుదిన్, కరుణాకర్, గుమ్మడి మురళి, జూనియర్ అసిస్టెంట్ సిహెచ్. కెనడి, ఎలక్ట్రిషన్ అలీ బేగ్, శ్రీకాంత్ శర్మ, ఐమంత్స్, టెక్నీషియన్స్, ఏరియా వర్క్ షాప్ ఉద్యోగులు, ఆల్ ట్రేడ్ అప్రెంటిస్లు, డి.ఎల్.ఆర్, కార్మికులు పాల్గొన్నారు.

## వెంకటేష్ గని కోల్ మైన్ సింగరేణి కార్మికులతో నడిపించాలి





### టిబిజికేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)- కొత్తగూడెం ఏరియాలోని వెంకటేష్ గని కోల్ మైన్ సింగరేణి కార్మికులతో నడిపించాలని టిబిజికెఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ కోరారు.ఈ క్రమంలో వెంకటేష్ గని కోల్ మైన్ లో కాపుకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం గని అడిషనల్ మేనేజర్ అనిల్కి మెమోరాండం అందజేశారు.అనంతరం కాపు కృష్ణ మాట్లాడుతూ సింగరేణిలో కార్మికుల అబద్ధపు మాటలు చెప్పి గెలిచినా రెండు యూనియన్లు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను మరచి ట్రాన్స్ఫర్ డిప్యూటేషన్ పైరవిలకు పరిమితం అయ్యారని ఎవరికి నచ్చిన వారికి డిప్యూటేషన్ మీద నచ్చిన ప్రాంతాలకు పంపిస్తున్నారన్నారు.గత వంద సంవత్సరాల నుండి సింగరేణి ద్వారా కొత్తగూడెం ప్రాంతంలో సింగరేణి కార్మికులతో బొగ్గు తవ్వకాలు చేస్తున్నారని, కొత్తగా ప్రారంభమైన వెంకటేష్ కోల్‌మైన్‌లో బొగ్గును ప్రైవేటు వారితో తవ్వకాలు చేయుట కొరకు సింగరేణి యాజమాన్యం ప్రయత్నలు చేస్తున్నారని తెలిపారు. ప్రైవేటు వారికి అప్పజెప్పడం వలన కొత్తగూడెం ప్రాంతంలో సింగరేణి కార్మికులకు ఉద్యోగ అవకాశాలు లేకుండా పోతాయని రాబోయే నాలుగైదు సంవత్సరాలలో పివికె మైన్ కూడా బంద్ అవుతుందన్నారు. వికె కోల్ మైన్ ను సింగరేణి కార్మికులతో నడిపితే పీవీకే వాళ్లందర్నీ కూడా ఇక్కడ వికె సీఎంలో ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చని గతంలో మాదిరిగా మెడికల్ బోర్డు నిర్వహించి బోర్డకు పోయిన వారందరిని అన్ఫిట్ చేయాలని కోరారు. మెమోరాండం ఇచ్చిన వారిలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, సెంట్రల్ కమిటీ మెంబర్ కాగితపు విజయ్ కుమార్, పిట్ సెక్రటరీలు జివిస్ శ్రీనివాసరావు, ఆంజనేయులు,బ్రాంచ్ సెక్రటరీ రాజ్ కుమార్, సంతోష్, వెంకటేష్, కోటేశ్వరరావు, ప్రకాష్ సిఐటియు నాయకులు శ్రీరామ్ మూర్తి టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.